Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 99487 49799

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 95 విశాఖపట్నం, 19 జనవరి 2024 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## మహిళా లబ్ధిదారుల ఖాతాల్లో సీఎం జగన్‌చే నిధుల జమ...!



పేదలందరికి ఇళ్లు పథకంలో భాగంగా లబ్ధిదారులకు ఇప్పటివరకు రూ. 4,500.19 కోట్ల బ్యాంకు రుణాలు అందించినట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. వీటిపై లబ్ధిదారులు చెల్లిస్తున్న వడ్డీ మొత్తాన్ని ఏడాదికి రెండు విడతలుగా అందిస్తున్నట్లు వివరించారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు జరిగిన వడ్డీ రీయింబర్స్ మెంట్ కార్యక్రమంలో అర్హులైన 4,07,323 లబ్ధిదారులకు రూ.46.90 కోట్ల వడ్డీ రాయితీ మొత్తాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ ఒక్కో ఇంటి స్థలం మార్కెట్ విలువ ప్రాంతాన్ని బట్టి రూ.2.5 లక్షల నుండి రూ.15 లక్షలు పలుకుతున్న పరిస్థితిలో ఇళ్ల పట్టాలు, ఇళ్ల ద్వారా ప్రతి పేద అక్కచెల్లెమ్మకు కనీసం రూ. 5 లక్షల నుండి రూ. 20 లక్షల వరకు లబ్ధి.. రాష్ట్రవ్యాప్తంగా పేద అక్కచెల్లెమ్మల చేతుల్లో రూ. 2 లక్షల కోట్ల నుండి రూ. 3 లక్షల కోట్ల సంపద చేకూర్చినట్లు తెలిపారు.

'రాష్ట్రంలో పేద అక్కచెల్లెమ్మల సొంతింటి కల సాకారం కావాలన్న తపనతో రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల పైచిలుకు ఇంటి స్థలాలను ఉచితంగా అందించడమే

(మిగతా 2లో)

## 'పూర్ టు రిచ్' కాన్సెప్ట్‌ను ఆవిష్కరించిన చంద్రబాబు

పామర్రు: ఎన్టీఆర్ స్వగ్రామం కృష్ణా జిల్లా నిమ్మకూరులో తెదేపా అధినేత చంద్రబాబు దంపతులు పర్యటిం చారు. గ్రామంలోని ఎన్టీఆర్, బసవతా రకం విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పేదరిక నిర్మూలనకు తెదేపా మినీ మేనిఫెస్టోలో పెట్టిన 'పూర్ టు రిచ్' కాన్సెప్ట్‌ను ఆవిష్కరించి లక్ష్యాలను వివరించారు. ఈ పథకంలో పైలెట్ ప్రాజెక్టు కింద నిమ్మకూరు, నారావారిపల్లె గ్రామాలను ఎంపిక చేసినట్టు చంద్రబాబు చెప్పారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహకారం అందిస్తామ న్నారు. సంపద సృష్టించి అది పేదలు అనుభవించేలా చేయడమే పేదరిక నిర్మూలన ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. "నిమ్మకూరు గ్రామంలో 1800 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. కానీ, వ్యవసాయం చేసేది 80మంది మాత్రమే. చాలా మంది వలస వెళ్లారు. గ్రామం నుంచి పారిశ్రామికవేత్తలు



వస్తున్నారు. వారంతా స్వగ్రామంలో కుటుంబాలను బాగు చేసే బాధ్యత తీసుకోవాలి. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూత అందించాలి. ఆదాయాన్ని రెట్టింపు చేసే మార్గాలు అన్వేషించాలి. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు చేపట్టాలి. ఇది ఆరంభం మాత్రమే. అందరి ఆలోచ నలు తీసుకుని ముందుకు సాగుతాం" అని తెలిపారు.

## ఇంట్లోనే నిరాహార దీక్షకు దిగిన కోడికత్తి కేసు నిందితుడి తల్లి, సోదరుడు



విజయవాడ: పోలీసుల అనుమతి లేని కారణంగా కోడికత్తి కేసు నిందితుడు శ్రీనివాసరావు తల్లి సావిత్రి, సోదరుడు సుబ్బరాజు విజయవాడలోని తమ ఇంట్లోనే దీక్షకు పూనుకున్నారు..

సీఎం జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు పోయినా ఫర్వాలేదని, తన కుమారుడి కోసమే దీక్షకు కూర్చున్నట్లు ఆమె స్పష్టం చేశారు. విజయవాడ ధర్నా చౌక్‌లో దీక్షకు పోలీసుల అనుమతి కోరగా ఇవ్వలేదని.. అందువల్లే ఇంట్లోనే దీక్ష చేపట్టామన్నారు. వారి దీక్షకు విశాఖ దళిత సంఘాల ఐక్య వేదిక మద్దతు ప్రకటించింది..

## జనవరి 22న ఏపీలో స్కూళ్లకు సెలవు ఇవ్వండి..!

ఏపీలో పాఠశాలలకు ప్రభుత్వం సంక్రాంతి సెలవుల్ని మూడు రోజుల పాటు పొడిగించింది. గతంలో ఇచ్చిన సంక్రాంతి సెలవుల్ని పొడిగిస్తూ నిన్న ఉత్తర్వులు జారీ చేసింది. అయితే విజయవాడలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఈ నెల 21న సెలవు ఇచ్చేందుకు వీలుగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇంతవరకూ బాగానే ఉన్నా జనవరి 22న అయోధ్య రామాలయంలో ప్రాణప్రతిష్ఠ జరుగుతున్న సందర్భంగా పలు రాష్ట్రాలు సెలవు ఇచ్చినా ఏపీలో మాత్రం ఇవ్వకపోవడం వివాదం రేపుతోంది.

అయోధ్య రామాలయంలో రామ్ లల్లా



విగ్రహాల ప్రాణప్రతిష్ఠ రోజు చాలా రాష్ట్రాలు సెలవు దినంగా ప్రకటించాయి. కానీ ఏపీలో మాత్రం పాఠశాలలకు సెలవు ఇవ్వకపోవడంపై ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఫైర్ అయ్యారు. జనవరి 22న అయోధ్యలో ఓ అద్భుత ఘట్టం ఆవిష్కృతమవుతుందని, రామమందిర ప్రారంభం అనేది భారతీయుల శతాబ్దాల కల అని పురందేశ్వరి పేర్కొన్నారు. అలాంటి ఘట్టాన్ని వీక్షించేందుకు విద్యార్థులకు సెలవు ప్రకటించకపోవడాన్ని ఆమె తప్పుబట్టారు.

జనవరి 22న అయోధ్యలో ప్రాణప్రతిష్ఠను దృష్టిలో ఉంచుకుని చాలా రాష్ట్రాలు సెలవు ప్రకటించినా ఏపీలో మాత్రం అందుకు భిన్నంగా జనవరి 21 వరకే సెలవులు ఇచ్చారని పురందేశ్వరి ఆరోపించారు. రాజ్యాంగ

(మిగతా 2లో)

## ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్ స్కోప్ ఎమినెన్స్ అవార్డు 2019-20 గెలుచుకుంది

### డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఎక్సలెన్స్ కోసం



చెన్నై, (విశాఖ సమాచారమ్): బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రముఖ నవరత్న పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజ్ అయిన ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్, "డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్" విభాగంలో ప్రతిష్టాత్మక స్టాండింగ్ కాన్ఫరెన్స్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ (స్కోప్) ఎమినెన్స్ అవార్డు 2019-20తో ప్రదానం చేయబడింది. ఈ అవార్డు ప్రదానోత్సవం జనవరి 18, 2024న న్యూ ఢిల్లీలో జరిగింది మరియు గౌరవనీయులైన భారత ఉపరాష్ట్రపతి శ్రీ జగదీప్ ధంకర్ గౌరవనీయమైన హాజరయ్యాడు.

డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ విభాగంలో ఎన్ఎల్‌సిఐఎల్ సాధించిన విజయాన్ని అవార్డు ఫంక్షన్‌లో హైలైట్ చేశారు, ఆవిష్కరణ మరియు సాంకేతిక పురోగతికి సంస్థ యొక్క నిబద్ధతను నొక్కిచెప్పారు. డిజిటల్ పరివర్తన కార్యక్రమాలను స్వీకరించడం మరియు అమలు చేయడంలో కంపెనీ చేస్తున్న అత్యుత్తమ ప్రయత్నాలకు గుర్తింపుగా గౌరవనీయులైన భారత ఉపాధ్యక్షుడు శ్రీ జగదీప్ ధంకర్ ఈ అవార్డును ఎన్ఎల్‌సిఐఎల్‌కి అందించారు.

కె మోహన్ రెడ్డి, డైరెక్టర్ (ప్లానింగ్ & ప్రాజెక్ట్స్), మరియు డిఎస్శ్రీ సోలమన్ లూథర్ కింగ్, సిజిఎం (సిఎస్ & ఈఆర్‌పి), ఎన్ఎల్‌సిఐఎల్ తరపున గౌరవనీయులైన భారత ఉపరాష్ట్రపతి నుండి అవార్డును అందుకున్నారు. ప్రసన్న కుమార్ మోటుపల్లి నాయకత్వంలో, సిఎండి ఎన్ఎల్‌సిఐఎల్, మరియు ఎన్ఎల్‌సిఐఎల్ కుటుంబం యొక్క అంకితభావం సంస్థను విజయవంతమైన డిజిటల్ పరివర్తన వైపు నడిపించడంలో కీలక పాత్రను పోషించాయి, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రకృతి దృశ్యం మరియు పరిశ్రమ యొక్క ఉత్తమ పద్ధతులకు అనుగుణంగా ఉన్నాయి.

ప్రభుత్వ రంగంలో శ్రేష్ఠతకు బెంచ్‌మార్క్‌గా గుర్తించబడిన స్కోప్ ఎమినెన్స్ అవార్డులు, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ప్రముఖ జ్యూరీచే నిర్ణయించబడతాయి. కఠినమైన పోటీ విధానం ద్వారా, ఈ అవార్డులు పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ (పీఎస్ఈలు) మరియు సంస్థాగత వృద్ధికి మరియు జాతీయ ఆర్థిక వ్యవస్థకు



గణనీయంగా దోహదపడుతున్న వ్యక్తుల యొక్క ఆదర్శప్రాయమైన పనితీరును గుర్తించి, జరుపుకుంటాయి.

ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్ నిలకడగా శ్రేష్ఠతకు నిబద్ధతను ప్రదర్శించింది మరియు ఈ అవార్డు ఆవిష్కరణ మరియు సాంకేతిక వృద్ధిని ప్రోత్సహించడంలో సంస్థ యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. డిజిటల్ పరివర్తనకు కంపెనీ యొక్క వ్యూహాత్మక విధానం కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా సంస్థ మరియు ఆర్థిక వ్యవస్థ యొక్క మొత్తం అభివృద్ధికి గణనీయంగా దోహదపడింది.

ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ మరియు అంతకు మించి నైపుణ్యాన్ని పెంపొందించడానికి కట్టుబడి ఉంది.

## పారదర్శకత లోపించకుండా ఓటర్ల జాబితా రూపకల్పన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఓటర్ల జాబితా రూపకల్పనలో పార దర్శకత లోపించకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, పక్కా జాబితాను రూపొం దించి ప్రచురించాలని పరిశీలకులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జె. శ్యామలరావు జిల్లా అధికారులను ఆదేశించారు. యువ ఓటర్ల నమోదుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తప్పులు దొర్లకుండా జాబితాను రూపొందిం చాలని సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా గురువారం ఉదయం స్థానిక ఆర్డీవో కార్యాలయ మీటింగ్ హాలులో జాయింట్ కలెక్టర్, డీఆర్వో, ఈఆర్వో లతో ఆయన ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. జాబితా రూపకల్పన, సవరణ ప్రక్రియపై సమీక్షించారు. పక్కా జాబితాను రూపొందించేందుకు అను రించే విధానాలపై దిశానిర్దేశం చేశారు.

సమీక్షలో భాగంగా నియోజకవర్గాల వారీగా జాబితాలను పరిశీలిస్తూ ఆయన పలు అంశాలపై ఆరా తీశారు. జిల్లాలోని జనాభా, ఓటర్లు, పోలింగ్ స్టేషన్ల నిష్పత్తి తదితర వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఒకే చోట ఐదుకు మించి ఉన్న పోలింగ్

(మిగతా 2లో)

## కౌన్సిలర్‌పై పారిశుద్ధ్య కార్మికుల దాడి

### స్పందించని కమిషనర్

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): డిసెంబర్ 30వ తేదీన పార్వతీపురం పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణంలో ఇద్దరు కౌన్సిలర్ల మధ్య గొడవ జరిగింది. మీడియాతో మాట్లాడుతున్న ఒక కౌన్సిలర్‌ను ఆవేశంగా వచ్చిన మరో కౌన్సిలర్ అకస్మాత్తుగా కొట్టడం ప్రారంభించాడు. ఒక కౌన్సిలర్‌పై మరొక కౌన్సిలర్ చేస్తున్న దాడిని అక్కడున్న పాత్రికేయులతో సహా చుట్టుపక్కల అనేకమంది వీడియోగా చిత్రీకరించారు. అదే సమయంలో దాడిచేసిన కౌన్సిలర్ పక్కకు తొలగగా మున్సిపల్ కార్మికులు ఒక్క ఉదుటున పదుల సంఖ్యలో అక్కడికి చేరుకొని దెబ్బలుతిన్న కౌన్సిలర్‌ను మరింత దారుణంగా కొడుతూ అసభ్యపదజాలంతో దూషించినట్లుగా వీడియోలు చెబుతున్నాయి.

మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ఈ సంఘటనపై అక్కడే ఉన్న శాసనసభ్యుడుగాని కౌన్సిల్ హాల్‌లో ఉన్న ఛైర్‌పర్సన్‌గాని, కమిషనర్‌గాని ఎంత మాత్రమూ పట్టించుకోలేదు. వందేళ్ల చరిత్ర కలిగిన పార్వతీపురం మున్సిపాల్టీ చరిత్రలో ఎప్పుడూ ఇటువంటి దౌర్జన్యకర సంఘటన జరగలేదని, ఇలాంటి దౌర్జన్యాలను తీవ్రంగా పరిగణించకపోతే ప్రశాంతమైన పార్వతీపురం రాజకీయ వాతావరణంలో అరాచక శక్తులు పెరిగిపోయే ప్రమాదం ఉందని సీనియర్ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ కేసు విషయంలో కౌన్సిలర్లు పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. తలపై దాడి జరిగిందని ఒకరు, తనపై దాడిచేసి దూషించారని మరొకరు ఫిర్యాదులు చేసుకున్నారు. పోలీసులు విచారణ చేస్తున్నట్లు, ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఇంకా ఎటువంటి నిర్ణయానికి రాలేదని చెబుతున్నారు.



(మొదటి పేజీ తరువాయిలు)

### మహిళా లబ్దిదారుల ఖాతాల్లో సీఎం జగన్‌చే నిధుల జమ...!

గాకుండా ఇంటి నిర్మాణానికి ఒక్కో ఇంటికి 2.70 లక్షలు మేర లబ్ది చేకూరుస్తూ, ఆపై మరో లక్షకు పైగానే ప్రతి ఇంటిపై మౌలిక వసతులకు ఖర్చు చేస్తూ... యూనిట్ కు రూ.1.80 లక్షలు చొప్పున లబ్ధిదారులకు అందిస్తూ ఉచిత ఇసుక ఇవ్వటం ద్వారా రూ.15వేలు, సిమెంట్, స్టీలు, మెటల్ ఫ్రేమ్స్, ఇంకా ఇతర నిర్మాణ సామాగ్రిని తక్కువ ధరకే అందించటంతో ఇంకో రూ. 40వేల మేర లబ్ధి చేకూరుస్తూ మరోవైపు పావలా వడ్డీకే రూ. 35వేలు చొప్పున బ్యాంకు రుణం మనందరి ప్రభుత్వంలో అదుతోంది' అని సీఎం జగన్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో ఇళ్ల స్థలాల పంపిణీ, ఇళ్ల మంజూరు చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 71,811.50 ఎకరాల విస్తీర్ణంలో 31లక్షల ఇళ్ల పట్టాలు అక్కచెల్లెమ్మలకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. 22 లక్షల ఇళ్ళ నిర్మాణంలో ఇప్పటికే 8.6 లక్షలకు పైగా ఇళ్లు పూర్తి చేసి లబ్దిదారులకు అందించగా మిగిలిన ఇళ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు పేర్కొన్నారు.

### జనవరి 22న ఏపీలో స్కూళ్లకు సెలవు ఇవ్వండి..!

నిర్మాత అంబేద్కర్ విగ్రహావిష్కరణ కోసం జనవరి 21న సెలవు ఇవ్వడాన్ని తాము తప్పుబట్టడం లేదని, కానీ జనవరి 22న బాల రాముని ప్రతిష్ట కార్యక్రమం వీక్షణ కోసం సెలవు ఇవ్వకపోవడం వెనుక జగన్ సర్కార్ దురుద్దేశం ఉందని పురందేశ్వరి విమర్శించారు. 22న కూడా సెలవు ప్రకటించే అవకాశం ఉన్నా ఉద్దేశపూర్వకంగానే ఆరోజు సెలవు ఇవ్వలేదన్నారు.

### పారదర్శకత లోపించకుండా ఓటర్ల జాబితా రూపకల్పన

స్టేషన్ల వివరాలను అడుగుతూ భద్రతాపరమైన లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఫైనల్ జాబితా ప్రచురణ కాపీలను రాజకీయ పార్టీల జిల్లా ప్రెసిడెంట్ లేదా సెక్రటరీలకు అందజేయాలని చెప్పారు. అలాగే పోలింగ్ స్టేషన్లలో జాబితాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. సెలక్టోరల్ అధికారుల నియామకం, రిపోర్టింగ్ అథారిటీ గురించి అడిగి తెలుసుకున్నారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులేమైనా ఉంటే తక్షణమే పరిష్కరించాలని ఈఆర్వోలను పరిశీలకులు జె. శ్యామలరావు ఆదేశించారు. అందరూ సమన్వయం వహించి పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు.

సమావేశంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు తీసుకున్న చర్యల గురించి జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ ఓటర్ల జాబితా పరిశీలకులకు వివరించారు. జనవరి 22వ తేదీన ఫైనల్ లిస్టు ప్రచురించనున్న నేపథ్యంలో పటిష్ట చర్యలు చేపట్టామని తెలిపారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులకు నిర్ణీత కాలంలో పరిష్కారం చూపామని వెల్లడించారు.

సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఈఆర్వోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర రెడ్డి, లక్ష్మారెడ్డి, మూర్తి, శేష శైలజ, అఖిల, ఎన్నికల సెల్ అధికారులు, ఎన్నికల డీటీలు పాల్గొన్నారు.

## నేటి నుంచి జిల్లాలో కుల గణన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కులాల వారీ జనాభా, వారి ప్రస్తుత సామాజిక, విద్య, ఆర్థిక పురోభివృద్ధి తెలుసుకోవడానికి, సముచిత విధాన నిర్ణయాలు చేపట్టడానికి కుల గణన ప్రక్రియను ఈ నెల 19వ తేదీ నుంచి నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో విశాఖపట్టణం జిల్లా పరిధిలో కూడా శుక్రవారం నుంచి కులగణన చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో సచివాలయ సిబ్బంది ద్వారా ప్రత్యేక మొబైల్ యాప్ సహాయంతో ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని పేర్కొన్నారు. ఇది వరకే ఈ సర్వేపై వివిధ వర్గాల ప్రజలు, ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకోవడానికి జిల్లా స్థాయి సదస్సులు నిర్వహించామని గుర్తు చేశారు. జోనల్, మండల, సచివాలయ స్థాయిలో సిబ్బంది అందరికీ ఈ సర్వే పై సమగ్ర శిక్షణ కూడా అందించినట్లు వివరించారు. వివిధ కారణాల వల్ల సర్వే వాయిదా పడిందని శుక్రవారం నుంచి జిల్లాలో జరుగుతుందని వెల్లడించారు. సర్వేలో భాగంగా వివరాలు సేకరించే సిబ్బందికి ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని ప్రకటన ద్వారా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత విభాగాల అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

**ఈ విధంగా కులగణన షెడ్యూల్**

జనవరి 19 - 28 : ఇంటింటి సర్వే

జనవరి 29- ఫిబ్రవరి 2 వరకు : మిగిలిపోయిన ఇళ్లు, వ్యక్తుల వివరాల సేకరణ

ఫిబ్రవరి 15 వరకు : సచివాలయ స్థాయిలో డేటా క్రోడీకరణ ఇతర ప్రక్రియలు.

### కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్‌ను విచారించిన ఈడీ

విశాఖ ఇండస్ట్రీస్, ఎంఎస్ విజిలెన్స్ సెక్యూరిటీస్ లావాదేవీల వ్యవహారంలో చెన్నూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ గురువారం ఈడీ ఎదుట విచారణకు హాజరయ్యారు. రూ.8 కోట్ల బ్యాంకు లావాదేవీలపై గతంలో తెలంగాణలో పోలీసులు కేసు నమోదు చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో విశాఖ ఇండస్ట్రీస్, ఎంఎస్ విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ మధ్య రూ.100 కోట్ల లావాదేవీలు జరిగినట్లు తేలింది.

ఈ వ్యవహారానికి సంబంధించి మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతోంది. ఈ విషయమై నేడు వివేక్‌ను ప్రశ్నించింది. గత ఏడాది నవంబర్ నెలలో విశాఖ సంస్థల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఎంఎస్ విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ బోగస్ సంస్థ అని గుర్తించి కోట్లాది రూపాయలకు సంబంధించిన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు.

## సృజనాత్మకంగా శకటాలను తీర్చిదిద్దాలి



**విజయనగరం:** జిల్లా కేంద్రంలోని పోలీసు పెరేడ్ మైదానంలో ఈనెల 26న జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించే గణతంత్ర వేడుకల్లో ఏడాది కాలంలో జిల్లా సాధించిన ప్రగతిని ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రతి ఏటా నిర్వహించే తరహాలోనే ప్రభుత్వ శాఖల ప్రగతిపై ఆయా శాఖల ఆధ్వ ర్యంలో శకటాలను ప్రదర్శించాలని, వాటిని సృజనాత్మకంగా, చూపరులను ఆకట్టుకొనే విధంగా రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. గణతంత్ర వేడుకల ఏర్పాట్లపై గురువారం కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఏడాది కాలంలో ప్రభుత్వం కొత్తగా చేపట్టిన జగనన్న సురక్ష, ఆరోగ్య సురక్ష, ఆడుదాం ఆంధ్ర, వికసిత్ భారత్ సంకల్పయాత్ర, పి.ఎం.జన్‌మన్ వంటి కార్యక్రమాలపై సమాచారంతో స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలు, డి.ఆర్.డి.ఎ, డ్వామా, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యం, గ్రామీణ నీటిసరఫరా, గృహనిర్మాణం, మహిళాశిశు సంక్షేమం, పంచాయతీరాజ్, ఓటర్ల చైతన్యం, మెగా మౌళిక సదుపాయాల ప్రాజెక్టులపై శకటాలు రూపొందించి ప్రదర్శించాలని కలెక్టర్ ఆదేశించారు. మరో పన్నెండు ప్రభుత్వ శాఖల ద్వారా నేత వస్త్రాలు, డ్వాక్రా ఉత్పత్తులు తదితర అంశాలు ప్రదర్శించేలా స్టాల్స్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు మైదానంలో తాగునీరు తదితర ఏర్పాట్లను మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేయాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష, ఆడుదాం ఆంధ్ర వంటి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో మంచి ప్రతిభ కనబరచిన వారిని ప్రోత్సహించేలా వారి పేర్లను ప్రశంసాపత్రాల కోసం సిఫారసు చేయాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి.అనిత తదితరులు పాల్గొన్నారు.

## మిలాన్ 2024 సందర్భంగా భద్రతా ఏర్పాట్ల పై సమీక్ష



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నగర పోలీస్ కమిషనర్ Dr.ఏ.రవి శంకర్, ఐ.పి.ఎస్., కమిషనర్ వారి కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో ఫిబ్రవరి 19 నుండి 27వ తేదీ వరకు రెండు ఫేజ్ లుగా బీచ్ రోడ్ నందు నిర్వహించనున్న Milan 2024 సందర్భంగా పలువురు నేవీ ఉన్నతాధికారులు మరియు పోలీసు ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో milan-2024 సందర్భంగా నగరానికి పలువురు ఇతర దేశాల నుంచి పలువురు ప్రముఖులు, గౌరవ ఉపరాష్ట్రపతి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారితో పాటు పలువురు వి.వి.ఐ.పి మరియు వి.ఐ.పి లు వచ్చు అవకాశం ఉన్నందున, విశాఖ పర్యటన భద్రతకు అవసరమైన అధికారులు, సిబ్బంది కోసం , సభ ప్రాంగణం వద్ద భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ ప్రాంతాలు, వి.ఐ.పి కాన్వోయ్ లు, వాటిని నిలిపే ప్రాంతాలు, అధికారులు మరియు సిబ్బంది వసతి ఏర్పాట్లు తదితర అంశాలు చర్చించడమైనది.

ఈ సమావేశంలో సి.పితో పాటుగా డీ.సీ.పీ-1 కే. శ్రీనివాసరావు ఐ.పీ.ఎస్.,గారు, డి.సి.పి-2(ఎల్& ఓ) కె.ఆనంద రెడ్డి, డి.సి.పి (క్రైమ్స్) శ్రీమతి పల్లా వెంకటరత్నం గారు, నేవీ ఉన్నతాధికారులు మరియు నగర ట్రాఫిక్ ఉన్నతాధికారులు ఇతర అధికారులూ పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్లు భద్రతా నియమాలు పాటించాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆర్టీసీ డ్రైవర్లు విధిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలి అని ఈస్ట్ ట్రాఫిక్ సిఐ ఎస్. అమ్మి నాయుడు కోరారు. ఆయన వాల్తేరు డిపోలో గురువారం జరిగిన రోడ్డు భద్రతా మాసో త్సవలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్టీసీ బస్సులు బస్టాప్ వద్ద సక్రమంగా ఆపాలని సూచించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్.ఏ. గణేష్ రెడ్డి మాట్లాడుతూ, సిబ్బంది ఎడ్యుకేట్, ఇంజినీరింగ్, ఎన్ఫోర్స్ మెంట్ (ఈ ఈ ఈ) ద్వారా భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, సిటీ బస్సుల్లో ఫుట్ పాత్ మీద హ్యాంగింగ్ లేకుండా కండక్టర్లు చర్యలు తీసుకోవాలని కోరారు. డిపో మేనేజర్ కే. సుధాకర్ రావు మాట్లాడుతూ, ఈ నెల 15 న మొదలైన మాసొత్సవలు ఫిబ్రవరి 14 వరకు జరుగుతాయి అన్నారు. డ్రైవర్స్ మీద మానసిక ఒత్తిడి నివారణకు గాను వారి కుటుంబ సభ్యులుకి కౌన్సెలింగ్ వంటి కార్యక్రమాలు కూడా జరుగుతాయి అన్నారు. అలాగే, వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో గ్యారిజి కార్మికులు, డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వపథకాలు ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పమే వికసిత్ భాతర

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మారుమూల ప్రాంతంలోని ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందని కేంద్ర ఆయూస్ మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ మహేంద్ర మంజు పార తెలిపారు.

గురువారం పిఠాపురం మండలం కందరాడ గ్రామంలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో కేంద్ర ఆయూస్ మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మహేంద్ర మంజు పార, కాకినాడ ఎంపీ వంగాగీత, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం చేకూర్చాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఉండాలని ప్రధానమంత్రి సంకల్పంమని ఆయన అన్నారు. దీనికోసం అన్ని స్థాయిల్లో అధికారులు సమన్వయంతో పనిచేసి దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళ్లాలని ఆయన సూచించారు .కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి చేర్చడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని, వికసిత్ భారత్ కార్యక్రమం నవంబర్ 15వ తేదీన జార?ండ్ లో గౌరవ ప్రధానమంత్రి గారు ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలను ప్రతి గ్రామంలో ప్రచారం చేయడానికి మూడు వేల రథాలను ప్రారంభించడం జరిగిందని మంత్రి వివరించారు. ఆయుష్మాన్ భారత్ పథకం ప్రపంచంలోనే పెద్ద ఆరోగ్య కార్యక్రమాన్ని దీని ద్వారా ఐదు లక్షల రూపాయల వరకు ఆసుపత్రులలో ట్రీట్మెంట్ చేయించుకోవచ్చని ఆయన తెలిపారు. ఇప్పటివరకు 12 కోట్ల కుటుంబాలు, 55 కోట్ల మంది జనాభా ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని ఆయన అన్నారు. ఈ జన ఔషధీ కేంద్రాల కేంద్రాలలో 80 నుంచి 90 శాతం సబ్సిడీపై మందులు అందించడం జరుగుతుందని ఆయన వివరించారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా దారిద్ర రేఖకు దిగనున్న ఐదు కోట్ల 12 లక్షల మంది మహిళలకు ఉచితంగా ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్లు అందించడం జరిగిందని ఆయన అన్నారు. గరీబ్ కళ్యాణ అన్న యోజన పథకం ద్వారా ఐదు కేజీలు రైసు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, దీన్ దయాల్ అంత్యోదయ పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు అందజేసి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా తోడ్పాటును అందించడం జరుగుతుందని ఆయన వివరించారు. ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం ద్వారా పేద లందరకు ఇళ్లు నిర్మించుకునేందుకు రూ .లక్ష 80 వేలు వరకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ఆయన అన్నారు గప్రధానమంత్రి సురక్ష బీమాయోజన క్రింద ప్రమాద భీమ రక్షణ కల్పన కోసం 2.37 కోట్ల పాలసీలు నమోదు చేయడం జరిగిందని ఆయన వివరించారు. పీఎం జీవనజ్యోతి బీమా యోజన పథకం ద్వారా యాట నవీకరణ పద్ధతిలో ఏడాది పాటు జీవిత బీమా రక్షణకు 1.1 కోట్లు పాలసీలు నమోదు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో ఎ.రమణా రెడ్డి, జిల్లా పంచాతీ అధికారి కే.భారతి సౌజన్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కందరాడ సర్పంచ్ నాగ భారతి, ఎంపీడీవో చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

### పంచాంగం

శుక్రవారం 19-01-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం , హేమంత ఋతువు
పుష్య మాసం

తిథి : శు. నవమి రా. 01.15

నక్షత్రం : అశ్వని ఉ. 07.16

వర్జ్యం : సా. 04.26 ల 05.57

## పరవాడలో ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడలో స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మనసుల్లో ఎన్టీఆర్ స్థానం శాశ్వతంగా ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందని వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. సినీ పరిశ్రమంలో రారాజుగా వెలిగిన మహానుభావుడు , తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఒక వెలుగు వెలిగిన మహనీయుడు నందమూరి తారక రామారావు పేదవాడికి కూడు, గూడు, గుడ్డ, ఇచ్చి పలు సంక్షేమ పథకాలు అమలుపరిచి, ముఖ్యంగా మహిళలకు సమాన ఆస్తి హక్కు కల్పించిన మహానుభావుడు అటువంటి మహానుభావునికి నివాళు లర్పించడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైల జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, అట్ట సన్యాసి అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న, పైల రామచంద్రరావు, పైలా చిన అక్కునాయుడు మహిళా అధ్యక్షురాలు పైల వరలక్ష్మి, పైలా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల సారి ఊరేగింపు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర లోనే పేరుగాంచిన వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరుల సారే ఊరేగింపు గురువారం ఘనంగా జరిగింది. ఈ ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 83వ కార్పొరేటర్ జాజుల ప్రసన్నలక్ష్మి రమేష్ హాజరై ఊరేగింపు ప్రారంభించారు. ఈ నెల 22న జరిగే గౌరీ పరమేశ్వరుల మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈ ఊరేగింపు నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు వాకాడ బాబు, ఉపాధ్యక్షులు ఎస్ నర్సింగ్ రావు, కార్యదర్శి మద్దాల నూకరాజు, సహాయ కార్యదర్శి పనస శ్రీకాంత్, కోశాధికారి వేల్పుల గణేష్ తెలిపారు. ముందుగా వేల్పుల వీధి లో ఉన్న రామాలయం వద్ద మహిళలు తయారు చేసిన పిండి వంటలను ప్రదర్శనగా ఉంచారు. అనంతరం వేల్పుల వీధి లోని పురవీధులలో ప్రదర్శన ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు మెయిన్ రోడ్డు కుండా సాగి చిన్న నాలుగు రోడ్లు నాలుగు రోడ్ల మీదుగా గౌరీ పరమేశ్వరుల ఆలయాని కి ఊరేగింపు చేరుకుంది. అనంతరం గౌరీ పరమేశ్వరుల ఆలయంలో పూజలు నిర్వహించి భక్తులకు సారే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దోమరౌతు రామారావు, నల్లల దేవుళ్ళు, ముత్తా ఈశ్వరరావు, గరికి వెంకట్రావు, ఉగ్గిన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో స్కూళ్లకు సంక్రాంతి సెలవుల పొడిగింపు

ఏపీలో స్కూళ్లకు సంక్రాంతి సెలవులు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి ఏపీలో స్కూళు సంక్రాంతి సెలవుల అనంతరం జనవరి 19న ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, సెలవులను మరో మూడ్రోజులు పొడిగిస్తున్నట్టు రాష్ట్ర విద్యాశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలో పాఠశాలలు జనవరి 22న పునఃప్రారంభం అవుతాయని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేశ్ కుమార్ పేర్కొన్నారు. టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తుల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్టు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 19-01-2024

# జనరల్ కరియప్ప

1948 అప్పటి తాత్కాలిక ప్రధాని నెహ్రూగారు మిలిటరీ అధికారులను ఉద్దేశించి ,డియర్ ఫ్రెండ్స్ "మన మిలిటరీలో అనుభవజ్ఞులైన అధికారులు లేనందున కొన్ని సంవత్సరాలపాటు ఆంగ్లేయులలోనే ఒకరిని ఫీల్డ్ మార్షల్ గా నియమిద్దామనుకుంటున్నాను..మీ అభిప్రాయం చెప్పండి అని అందరి మొహాలలోకి చూసేడు..అందరూ అలవాటు ప్రకారం వినయంగా తలలూపేశారు. కానీ నాథూసింగ్ రాథోడ్ అనే అధికారి లేచి వినయంగా రెస్పెక్టెడ్ సార్ "మనదేశంలో ప్రధానిగా పనిచేసిన అనుభవం ఎవరికీ లేదు..కొన్నాళ్ళు ఆంగ్లేయులలోనే ఒకరిని ప్రధానిగా నియమించుకుంటే బాగుంటుంది కదా? అన్నాడు.

అంతే ఆ అధికారులంతా నిశ్చేష్టులైపోయారు..ఊహించని ప్రశ్నకు నెహ్రూగారు కూడా నిర్ఘాంతపోయారు..పిన్ డ్రాప్ సైలెన్స్ ...ముందుగా నెహ్రూగారే తేరుకొని"డియర్ సర్,మీరు సైన్యాధ్యక్షుడిగా వుంటారా అని రాథోడ్ తో అన్నారు..అందుకు ఆయన వినయంగా ,సార్ నాకంటే ఎంతో అనుభవం,నైపుణ్యం,ప్రతిభాపాటవాలు కలిగిన అధికారులున్నారు"వారిని నియమించండి అన్నాడు ...మీరే చెప్పండి సార్ అని నెహ్రూగారు అడగగా, సార్! మేజర్ కరియప్ప గారు అందుకు అర్హులు వారిని నియమించండి అని అనగానే అక్కడ అధికారులందరూ చప్పట్లతో అంగీకారం తెలపడం,కరియప్ప గారిని సైన్యాధ్యక్షునిగా నియమించడం జరిగిపోయింది..ఆయనను మిలటరీ జనరల్ గా నియమించిన రోజును పురస్కరించుకొని జనవరి15 సైనికదినోత్సవంగా మనదేశం జరుపుకుంటుంది.

కరియప్పగారు రెండో ప్రపంచయుద్ధంలో ,1947 పాక్ యుద్ధంలోనూ పాల్గొని తన వ్యూహ చతురతను చాటుకొన్నారు..మంచి యుద్ధవ్యూహ రచనా పరుడిగా పేరుతెచ్చుకున్నారు. మనమంతా నిర్భయంగా బతకగలుగుతున్నామంటే సరిహద్దులలో అను క్షణం అప్రమత్తంగా కాపలా కాస్తున్న మన సైన్యుకుల చలువే...సైనికులందరికీ హృదయ పూర్వక అభినందనలు తెలియచేద్దాం!

ఈస్ట్ కోస్ట్ రైల్వే
టెండరు నెం. SANDT_WAT_24_S_UFSBI
పని పేరు: వాల్తేరు డివిజన్ K.R లైను నందు మీడియా డైవర్సిటీ (QUAD+OFC) కొరకు యూనివర్సల్ ఫెయిల్ సేఫ్ బ్లాకు ఇంటర్ ఫేస్ ఏర్పాటు చేయుట. ప్రదేశములు: 1) సింగపూర్ రోడ్ -కేతిగూడ, 2) కేతిగూడ-సికరపాయ్, 3) సికరపాయ్ -భాలుమస్కా, 4) భాలుమస్కా-లెల్లిగుమ్మ, 5) లెల్లిగుమ్మ-రౌలి, 6) రౌలి-టికిరి, 7) టికిరి-సింగారం, 8) లక్ష్మీపూర్ రోడ్-కాకిరిగుమ్మ, 9) కాకిరిగుమ్మ-బైగూడ, 10) బైగూడ-దామన్‌జోడి.
ప్రకటిత విలువ: ₹ 1.70.26.604.70. బయానా: ₹ 2.35.100/-, పూర్తి చేయు కాలం: 12 నెలలు.
బిడ్డింగ్ ప్రారంభ తేదీ: 18.01.2024
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 01.02.2024న 1600 గంటలు.
ఈ టెండరునకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించరు మరియు ఏదైనా అట్టి మాన్యువల్ ఆఫర్ అందినచో తిరస్కరిస్తారు.
ఇ-టెండరు డాక్యుమెంట్లుతోపాటు పూర్తి సమాచారం మరియు సవరణ లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in.
సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీరు, వాల్తేరు
PR-993/O/23-24

# 12వ వార్డులో ఘనంగా ఎన్ టి ఆర్ వర్ధంతి



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): 12 వార్డ్ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నందమూరి తారకరామారావు గారి వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది . కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఒమ్మి సన్యాసి రావు గారు ముఖ్య అతిధిగా పాల్గొని త్వరలోనే తెలుగు దేశం ప్రభుత్వం రావాలని ఆకాక్షించారు .కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు, అధ్యక్షులు గాడి సత్యం , ప్రధాన కార్యదర్శి పోతిన భరత్ , జిల్లా ఆర్గనైసింగ్ సెక్రటరీ ఒమ్మి పోల రావు , ఏదువక సన్యాసి రావు , ఉపాధ్యక్షులు కే గోపాల్ , తిమోతి , కాయిత గోవింద్ , సురల బ్రహ్మం , నాగరాజు , రవి, దువ్వి తాత రావు , పరదేశి ఆనంద్ మరియు వార్డ్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏయూ విసి ప్రసాద్ రెడ్డిని తొలగించాలి




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర జిల్లాలకు తలమానికంగా ఉన్నటువంటి ఆంధ్ర విశ్వవిద్యాలయంను వైసిపి కార్యాలయంగా మార్చడంలో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేనటువంటి వైసిపి పార్టీ కార్యకర్త ప్రసాదరెడ్డిని రెండవసారి వైస్ ఛాన్సలర్గా నియమించడాన్ని అఖిల భారత విద్యార్థి సమైక్య అఖిల భారత యువజన సమైక్య నేతలు ఆరోపించారు.

గురువారం సాయంత్రం ఏయూ మెయిన్ గేట్ ఎదురుగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ యూనివర్సిటీ చరిత్రను, యూనివర్సిటీ పరువును పూర్తిగా తుంగలోకి తొక్కుతూ రాజకీయ పార్టీ కార్యక్రమాలకు అడ్డాగా ఆంధ్ర యూనివర్సిటీని గతంలో వీసీగా ఉన్న ప్రసాద్ రెడ్డి మార్చారని విమర్శించారు. ఆయనపై ఇప్పటికే కోర్టులో కేసు ఉందని, అనేక విద్యార్థి, పౌర ప్రజాసంఘాలు, మేధావులు ప్రసాద్ రెడ్డి అక్రమాలను ప్రశ్నించిన్నారని గుర్తు చేశారు. మరలా అవేవి పట్టనట్టు ప్రభుత్వం మళ్ళీ అదే ప్రసాద్ రెడ్డిని నియమించి యూనివర్సిటీ పరువును మంట కలిపితే చూస్తూ ఊరుకోమని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ గా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్చూరు రాజేంద్ర బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి జాన్సన్ బాబు లతో పాటు విద్యార్థి యువజన సంఘాల నేతలు పాల్గొన్నారు.

# పంచాయితీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ



రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): గ్రామ పంచాయతీలో ప్రణాళికా బద్ధమైన కార్యాచరణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపిడిఒ కె.ఎస్.కొండలరావు పేర్కొన్నారు.రాంబిల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఈ.ఓ.పి.ఆర్.డీ రాజు గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలు- 2024-2025 సంబంధించిన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఒ కె.ఎస్.కొండలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీల్లో ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసి గ్రామ పంచాయతీలకు వస్తున్న నిధులు, గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను కలుపుకొని చేపట్టాల్సిన పనులను రూపొందించుకోవాలని తెలిపారు. జిపిడిపి (గ్రామ పంచాయతీ డెవలప్ మెంట్ ప్లాన్) ప్రాముఖ్యత, ఆవశ్యకతను వివరించారు.తదుపరి సర్పంచులు, కార్యదర్శులు పాత్రను వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి జి.శిరీషా శ్రీనుబాబు, అన్ని గ్రామ పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఇచ్చిన బీసీల రాజ్యాధికారం ఆ చిత్తశుద్ధి అధికార పక్షం ప్రతిపక్షాలకు నేడు లేదు

విజయవాడ భారత దేశంలో స్వతంత్రం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో నటరత్న డాక్టర్ నందమూరి తారక రామారావు గారు తెలుగుదేశం పార్టీ పెట్టిన తర్వాతే బీసీలకు రాజ్యాధికారంలో గౌరవప్రదమైన స్థానం దక్కిందని నేషనల్ బీసీ ఫైర్ బ్రాండ్ లీడర్ కర్రి వేణుమాధవ్ పేర్కొన్నారు నేటి అధికార ప్రతిపక్ష నాయకులు బీసీలకు ఇచ్చే గౌరవం చూస్తుంటే బీసీలను ఓటు బ్యాంక్ గా వాడుకోవడం తప్పితే బీసీలకు ఇచ్చిన పదవులు ఏ రకమైనటువంటి అధికారాలు లేకుండా తమ కులానికి చెందిన వారిని రిమోట్ లా పెట్టుకుని ముందుకు వెళుతున్న తీరు చూస్తుంటే నాడు ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు గారు బీసీల్లో సమర్థత బీసీ వర్గాల్లో నూతన చైతన్యం భవిష్యత్ తరాలకు మంచి నాయకులను అందించే విధంగా వారి నడవడికని నేర్పి ముందుకు తీసుకువెళ్తే కానీ నేడు అధికారపక్షం తీరు చూస్తే పదవులు ఇచ్చిన వాటికి ఏ రకమైనటువంటి అధికారాల్లేకుండా కొనసాగిస్తున్నారని కనీసం ప్రతిపక్షాలు కూడా ప్రజాసంఘాలు మాట్లాడుతున్న విషయాలపై శ్రద్ధ పెట్టకుండా సీటుకి ఎంత డిపాజిట్ చేస్తారంటూ బేరసారాలు చేస్తుంటే ప్రజాస్వామ్యాన్ని ధనస్వామ్యంగా మార్చిన మీ తీరు పట్ల భారతమాత సిగ్గుపడుతుందని పార్టీలో సీనియార్టీ ఉంటే ధనికున్ని తీసుకువచ్చి సీటు వాళ్లకి ఇచ్చి సీనియర్లకు అన్యాయం చేస్తూ పార్టీలో వ్యవహరిస్తున్నాయని ప్రస్తుతం జనసేన నేత పవన్ కళ్యాణ్ ఒక్కరికి మాత్రమే రాజకీయ పార్టీగా జనాలను తరలించాల్సిన అవసరం లేకుండా ఉన్న నాయకుడు పవన్ కళ్యాణ్ మాత్రమే అని నాడు ఎన్టీఆర్ బీసీలకు ఇచ్చిన నిజమైన రాజ్యాధికారం మళ్లీ బీసీలకు దక్కాలంటే ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ పవన్ కళ్యాణ్ జనసేన పార్టీలకు అధికారంలోకి వచ్చే విధంగా 56% ఉన్న బీసీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉన్నదని బీసీ కర్రి వేణుమాధవ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నాటి నేషనల్ ఫ్రంట్ చైర్మన్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగు వాళ్లకు ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చిన నటరత్న డాక్టర్ నందమూరి తారక రామారావు గారి 28వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.

# ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): నందమూరి తారకరామారావు బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా ఎంతో తోడ్పాటు అందించారని టీడీపీ నాయకులు పప్పల చలపతిరావు కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా గురువారం నాడు ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించిననంతరం యలమంచిలిలో గల టిడిపి కార్యాలయం వద్ద మాజీ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పప్పల చలపతిరావు పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. యలమంచిలి గ్రామీణ ప్రాంతమైన పేట బయ్యవరంలో మాజీ వైస్ ఎంపీపీ, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు గొన్నాబత్తుల నాగేశ్వరరావు(శేషు) ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తూ ఎన్టీఆర్ అమరహే అనే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు జాతిని ఢిల్లీకి చాటి చెప్పిన గొప్ప వ్యక్తని కొనియాడారు. అతి తక్కువ కాలంలోనే పార్టీని స్థాపించి అన్ని తానై భుజాన వేసుకొని 9 నెలల్లోనే అధికారంలోకి తెలుగుదేశం పార్టీని తెచ్చిన మహనీయుడన్నారు. పేదవారికి కూడు గుడ్డ అందాలనే ఉద్దేశంతో ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొని పేద ప్రజల్లో మహనీయుడుగా నిలిచిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు .ఆయన మన మధ్య లేకపోయినా ఆయన వేసిన బాటల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు క్రమశిక్షణతో నడుచుకుంటూ తెలుగుదేశం పార్టీని ఎల్లప్పుడు కాపాడుకుంటునారన్నారు.

## నగరంలో నేడు డా.అంబేద్కర్ కూడలిలో మానవహారం

విజయనగరం: సామాజిక సమతా సంకల్ప మహోత్స వంలో భాగంగా నగరంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ కూడలిలో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు మానవహారం నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి తెలిపారు. విజయవాడలో విగ్రహావిష్కరణ చేస్తున్న సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి నగర ప్రజలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# నేటి నుంచి 10 రోజుల పాటు కుల గణన సర్వే

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కులగణన ద్వారా సంక్షేమ పథకాలు అన్ని వర్గాల వారికి మరింత చేరువ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.ఈ నేపథ్యంలో నేటి నుంచి 28 వరకు మున్సిపాలిటీలో గల 13 వార్డులలో ఆయా సచివాలయ ఉద్యోగులు వార్డులో ఇంటింటికి వెళ్లి కుల గణన చేపట్టనున్నట్టు మున్సిపల్ కమీషనర్ కె.కొండలరావు గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.కుల గణన సర్వే జరిగినప్పుడు వార్డులో ఆ కుటుంబాలు లేనట్లయితే మరలా 29 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు సర్వే చేపడతామన్నారు.

# ఇళ్ళు నిర్మించుకున్న లబ్ధిదారులకు రూ. 89.55 కోట్లు వడ్డీ రాయితీ



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో పేదలందరికీ ఇళ్ళు నిర్మించుకున్న లబ్ధిదారులకు రూ. 89.55 కోట్లు వడ్డీ రాయితీ జమ అయింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మెహన్ రెడ్డి వర్చువల్ విధానంలో ఇళ్ల లబ్ధిదారులకు గురువారం రాయితీ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకూ జిల్లాలో జగనన్న ఇళ్ళు నిర్మించుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం సుమారు రూ. 89.55 కోట్లు వడ్డీ రాయితీని మంజూరు చేసిందని తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే ప్రతీ పథకం పేద వానికి కచ్చితంగా అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. జిల్లాలో జగనన్న ఇంటి స్థలం పొంది, ఇళ్ళు కట్టని వారు వెంటనే ఇంటి నిర్మాణం మొదలు పెట్టాలన్నారు. జిల్లాలో సుమారు 25,419 మందికి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసింది. వారిలో సొంతంగా ఇల్లు కట్టుకున్న 7660 మంది లబ్ధిదారులకు నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు లబ్ధిదారులకు రాయితీ విడుదల జరిగింది.అనంతరం లబ్ధిదారులకు వడ్డీ రాయితీ చెక్ ను కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ పథకం సంచాలకులు రమేష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సర్వ సభ్య సమావేశం లో మిగులు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించిన మాజీ మంత్రి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన గౌ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భీమిలి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ప్రజా ప్రతినిధులు మండల అధికారులు తో నిర్వహించడం జరిగింది.

సమావేశంలో బాగంగా ఈ నాలుగున్నర ఏళ్ళలో ముఖ్యమంత్రి గారి తోడ్పాటు తో చేసిన అభివృద్ధి పనులు పై మిగిలిన పనులు పై అధికారులు ను అడిగి తెలుసుకోవడం జరిగింది.

అనంతరం ప్రతీ పంచాయితీ ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అవంతి గారు సర్పంచ్ యంపిటిసి లు ను అడగగా వారు మీ చొరవ తోడ్పాటు తో చాలా సమస్యలు పరిష్కారం అయినాయి చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి అని చెప్పుకోగానే వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులు కు అవంతి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

కార్యక్రమంలో భాగంగా అవంతి మాట్లాడుతూ ఎలక్షన్ నోటిఫికేషన్ త్వరలో విడుదల కానున్న నేపథ్యంలో మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ప్రప్రథమంగా మండలం లో ప్రజలకు త్రాగునీటి సౌకర్యార్థం జగనన్న

ఇళ్ళు నిర్మాణాలు సిసి రోడ్డు నిర్మాణం కాలువలు నిర్మాణాలు ప్రత్యేక దృష్టి అదికారులు సారించాలని,ప్రజలకు సేవలు అందించడం లో ఎలాంటి అలసత్వం చూపినా సహించేది లేదని, ప్రజాప్రతినిధులు నాయకులు ప్రజలకు రెండు కళ్ళు లాంటి వారని వారు బాగుంటేనే మనం బాగుంటామని కనుక ప్రతీ ఒక్కరు బాధ్యత తో మెలగాలని మాట్లాడారు.అనంతరం ఆడు ఆంధ్రా క్రికెట్ కిట్టు లను అవంతి చేతులు మీదుగా క్రీడాకారులు కు అందివ్వడం జరిగింది.ఈ సర్వ సభ్య సమావేశం లో ప్రభుత్వ అధికారులు - పద్మనాభం మండల ప్రజా ప్రతినిధులు - మండల పరిషత్ అదికారులు - సర్పంచ్ లు - యంపిటిసి లు - పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179

# హైబీపీని వెంటనే అదుపులో ఉంచుకోవాలంటే బ్లాక్ పెప్పర్ (మిరియాల)ని ఈ పద్ధతిలో తినాలి




ఈ రోజుల్లో అధిక రక్తపోటు సమస్య చాలా సాధారణమైంది, ప్రజలు దాని గురించి చాలా నిర్లక్ష్యంగా ఉన్నారు. కానీ అధిక రక్తపోటు లేదా రక్తపోటులో ఆకస్మిక పెరుగుదల మీకు చాలా ప్రమాదకరం. అందువల్ల, మీకు అధిక రక్తపోటు సమస్య ఉంటే, వెంటనే దానిని నియంత్రించాలి. మీకు తెలియకపోతే, వంటగదిలో ఉండే నల్ల మిరియాలు మీ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయని మీకు ఇక్కడ తెలియజేస్తున్నాం.

భారతదేశంలో, పురాతన కాలం నుండి ఔషధాలకు ప్రత్యామ్నాయ ఔషధంగా సుగంధ ద్రవ్యాలు ఉపయోగించబడుతున్నాయి. సుగంధ ద్రవ్యాలు అనేక వ్యాధులను నయం చేయడానికి ఉపయోగిస్తారు. యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసే కొన్ని మూలకాలు నల్ల మిరియాలులో ఉన్నాయని పరిశోధనలో తేలింది. అంటే అవి శరీరంలోని కణాలను రక్షిస్తాయి. అలాగే, నల్ల మిరియాలు రక్త సిరలను విస్తరించడంలో సహాయపడతాయి, ఇది రక్తపోటు మరియు అధిక BP ని నియంత్రణలో ఉంచుతుంది. సాధారణంగా నార్మల్ బి 120/80 ఉంటుంది. అయితే 140/90 ఉంటే కనుక బ్లడ్ ప్రెజర్ క్రమంగా పెరుగుతోందని, వెంటనే డాక్టర్ ను కలవాలని సూచన. అలా నియంత్ర చేయలేనప్పుడు సిరలు మూసుకుపోయి, హార్ట్ అటాక్, పక్షవాతం వంటి సమస్యలను ఎదుర్కొంటారు. అయితే ఇన్ స్టాంట్ గా సైన్స్ నిరూపితమైన కొన్ని హెూం రెమెడీస్ బిపిని కంట్రోల్ చేయడంలో సహాయపడుతాయి. అందులో మిరియాలు ఒకటి.

**చిన్నగా కనిపించినా అనేక ప్రయోజనాలున్నాయి**

నల్ల మిరియాలు మీ మొత్తం ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుందనే దాని గురించి న్యూ ఢిల్లీలోని సరోజ్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్, (డైటెటిక్స్), డాక్టర్ నిధి ధావన్, "నల్ల మిరియాలు శరీరానికి చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. క్యాల్షియం, ఐరన్, ఫాస్పరస్, కెరోటిన్, థైమోన్ వంటి పోషక మూలకాలు ఇందులో ఉంటాయి.మిరియాలలో ఉండే పైపెరిన్ మూలకం ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది మరియు అనేక పొట్ట సంబంధిత వ్యాధులను నయం చేస్తుంది.ఇది నయం చేయడంలో కూడా ప్రభావవంతంగా ఉంటుంది.ఇది స్రావాన్ని వేగవంతం చేస్తుంది. కడుపులో హైడ్రోక్లోరిక్ యాసిడ్ కనుగొనబడుతుంది, తద్వారా జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుంది. క్యాన్సర్‌ను నివారించడంలో పైపెరిన్ మూలకం కూడా ఉపయోగపడుతుంది."

"మలేరియా, పంటి నొప్పి, జలుబు మరియు దగ్గు, కడుపులో గ్యాస్, డిప్రెషన్ మరియు అధిక రక్తపోటు వంటి సమస్యలను తొలగించడంలో మిరియాలు వినియోగం సహాయపడుతుంది." దీన్ని ఖాళీ కడుపుతో తింటే ఎన్నో లాభాలు వస్తాయని అంటున్నారు. నల్ల మిరియాలు, ప్లేట్‌లెట్స్‌తో పాటు, రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుంది, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది.

**నల్ల మిరియాలు అధిక రక్తపోటును అదుపులో ఉంచుతాయి**

రక్తపోటు పెరిగినప్పుడు అర టీస్పూన్ ఎండుమిరియాల పొడిని గ్లాసు నీటిలో కలుపుకుని తాగితే రక్తపోటు అదుపులో ఉంటుందని చెబుతున్నారు. దీనిపై డాక్టర్ కె. ఎస్ కులర్ మాట్లాడుతూ, మిరియాలలో ఉండే పైపెరిన్ ఔషధంలా పనిచేస్తుంది. అధిక రక్తపోటుకు ఔషధంలా కాల్షియం చానెళ్లను నిరోధించే సామర్థ్యం దీనికి ఉంది. అంతే కాకుండా, బ్లడ్ షుగర్, జీర్ణక్రియను నియంత్రించడంలో నల్ల మిరియాలు చాలా ప్రభావవంతంగా ఉంటాయి. వ్యవస్థను బలోపేతం చేయడం మరియు గుండె మరియు ప్రేగు సంబంధిత అంటువ్యాధులకు చికిత్స చేస్తుంది." మీరు ఆహారం నుండి టీ వరకు నల్ల మిరియాలు తీసుకోవచ్చు.

**మలబద్ధకం, అజీర్ణం మరియు జలుబుకు నల్ల మిరియాలు ఒక వరం.**

ఎండుమిర్చి ఒక్కటే కాదు అనేక వ్యాధులకు నివారిణి. శీతాకాలపు జలుబు, దగ్గు మరియు జలుబును నివారించడమే కాకుండా, ఇతర కడుపు వ్యాధులలో నల్ల మిరియాలు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇది మలబద్ధకం, అజీర్ణం, పైల్స్ మరియు ఆస్తమా వంటి వ్యాధుల నుండి మీకు ఉపశమనం కలిగించడంలో కూడా సహాయపడుతుంది. నల్ల మిరియాలు రెగ్యులర్ వినియోగం ఒత్తిడిని తగ్గించడంలో మరియు మానసిక స్థితిని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఎందుకంటే ఇది శరీరంలో సెరోటోనిన్ హార్మోన్‌ను ఉత్పత్తి చేస్తుంది, ఇది మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది.

**నల్ల మిరియాలు పోషకాల గని**

పరాస్ హాస్పిటల్ చీఫ్ న్యూట్రిషనిస్ట్ డాక్టర్ నేహా పఠానియా ప్రకారం, "మీ రక్తపోటును నియంత్రించడానికి నల్ల మిరియాలు చాలా ప్రభావవంతమైన మార్గం. ఆమె చెప్పింది, నల్ల మిరియాలలో ఉండే పైపెరిన్ మూలకం, దాని వేడిని ఇస్తుంది, ఇది రక్తంలో సహాయపడుతుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది.మిరియాల్లో పొటాషియం కూడా పుష్కలంగా ఉంటుంది.పొటాషియం హృదయ స్పందన రేటును నియంత్రించడంలో సహాయపడుతుంది మరియు రక్తపోటును నియంత్రించడంలో ఉపయోగపడుతుంది. ఇందులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది మరియు తక్కువ రక్తపోటును ఎదుర్కోవడంలో కూడా ఉపయోగపడుతుంది. ఎర్ర రక్త కణాల ఉత్పత్తిబీ ఇందులో మాంగనీస్ మరియు యాంటీఆక్సిడెంట్ ఎంజైమ్ ఉంటాయి."

**నల్ల మిరియాలు ఎలా ఉపయోగించాలో తెలుసా**

మీరు ఉదయం ఖాళీ కడుపుతో నిద్రలేచిన వెంటనే, ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో 1 నుండి 2 నల్ల మిరియాల పొడిని కలపండి. నీరు మరి వేడిగా లేకుండా గోరువెచ్చని నీటిని కూడా ఉపయోగించవచ్చు. ఈ మిశ్రమాన్ని తాగండి. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో నల్లమిరయాలు వేడినీళ్లు తీసుకోవడం వల్ల బీపీ అదుపులో ఉంటుంది.

కడుపు సమస్యల విషయంలో, మీరు 1 గ్లాసు మజ్జిగలో అర టీస్పూన్ మిరియాలు మరియు రాళ్ల ఉప్పును జోడించి తాగవచ్చు. అంతే కాకుండా ఎండుద్రాక్షతో మిరియాలను రాత్రిపూట కూడా తినవచ్చు.

నల్ల ఉప్పు మరియు మిరియాలు వేసి నిమ్మరసంలో కలిపి నీటితో తాగవచ్చు కావాలంటే ఒక చెంచా నెయ్యిలో ఎనిమిది మిరియాలు, కొద్దిగా పంచదార కలిపి రోజూ తినాలి.

రక్తపోటు కోసం, 1 గ్లాసు నీటిలో 5-6 మిరియాలు మెత్తగా పొడి చేసి కలిపి తాగాలి.

# చలికాలంలో జలుబు చేయకుండా హెన్నాను ఎలా అప్లై చేయాలి




కొన్నిసార్లు చలికాలంలో మెహందీని అప్లై చేయడం వల్ల మీకు హాని కలిగించవచ్చు. ఎందుకంటే హెన్నాకు జలుబు చేసే ప్రభావం ఉంటుంది మరియు ఈ సీజన్‌లో దీనిని ఉపయోగించడం వల్ల జలుబు మరియు దగ్గు వస్తుంది. ఇది కాకుండా, దీని ఉపయోగం బ్రోన్కైటిస్ మరియు ఆస్తమాతో సమస్యలు ఉన్నవారిలో కూడా అలెర్జీని ప్రేరేపిస్తుంది.

అటువంటి పరిస్థితిలో, మీరు శీతాకాలంలో హెన్నాను ఉపయోగించ కుండా ఉండాలి మరియు మీరు దానిని ఉపయోగిస్తున్నప్పటికీ, మీరు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి, తద్వారా మీరు గడ్డకట్టడాన్ని నివారించవచ్చు.

**బాగా ఎండపడుతున్నప్పుడు మెహందీని వర్తించండి**

మీరు బలమైన సూర్యకాంతి సమయంలో మెహందీని దరఖాస్తు చేయాలి లేదా మధ్యాహ్నం చెప్పాలి. దీని వల్ల రెండు ప్రయోజనాలు ఉంటాయి. మొదట మీకు చలి అనిపించదు. రెండవది, ఇది త్వరగా ఆరిపోతుంది మరియు మీరు చలికి దూరంగా ఉండగలుగుతారు. ఇది కాకుండా, ఎండలేని రోజులలో హెన్నాను జుట్టుకు అప్లై చేయకూడదని గుర్తుంచుకోండి. అలాగే, దీన్ని ఎక్కువగా ఉపయోగించకుండా ప్రయత్నిం చండి మరియు బదులుగా జుట్టును నల్లగా మార్చడంలో సహాయపడే ఇతర వస్తువులను ఉపయోగించండి. మీరు ఉల్లిపాయ నూనెను రాసుకున్నట్లుగా, ఉసిరికాయ తినండి లేదా మీ జుట్టుకు ఉసిరికాయ నీటిని రాసుకోండి.

**మెహందీలో పెరుగుకు బదులుగా పటిక నీటిని కలపండి.**

చుండ్రు మరియు స్కిన్ ఇన్ఫెక్షన్ వంటి సమస్యలను అధిగమించడానికి, ప్రజలు తరచుగా హెన్నాలో పెరుగును కలుపుతారు. అటువంటి పరిస్థితిలో, మీరు బదులుగా పటిక నీటిని ఉపయోగించవచ్చు. జుట్టు త్వరగా నల్లబడటంలో సహాయపడటమే కాకుండా, స్కాల్ప్ ఇన్ఫెక్షన్ మరియు చుండ్రు సమస్యలో కూడా ఇది ప్రభావవంతంగా ఉంటుంది.

**చలికాలంలో హెన్నాలో లవంగం నీటిని కలపండి**

చలికాలంలో హెన్నాను ఉపయోగించినప్పుడు, సాధారణ నీటిని ఉపయోగించవద్దు ఎందుకంటే ఇది జలుబు మరియు దగ్గుకు కారణమవుతుంది. అటువంటి పరిస్థితిలో, లవంగం నీటిలో హెన్నాను అప్లై చేయడం వల్ల జుట్టు యొక్క రంగు పెరుగుతుంది కానీ చిరిగిపోదు. దీని కోసం, గోరింట నానబెట్టడానికి ముందు లవంగం నీటిని సిద్ధం చేసి, ఆపై ఈ నీటిలో హెన్నాను కలిపి జుట్టుకు పట్టించాలి.


**టర్నిప్ రసంతో హెన్నాను వర్తించండి**

బీటా-కెరోటిన్‌తో పాటు, విటమిన్ సి మరియు ఇ వంటి అనేక యాంటీ-ఆక్సిడెంట్లు టర్నిప్‌లో కనిపిస్తాయి, ఇవి జుట్టును లోపలి నుండి పోషిస్తాయి. అంతే కాకుండా టర్నిప్ జ్యూస్‌లో హెన్నాను అప్లై చేయడం వల్ల రంగు త్వరగా సెట్ అవుతుంది మరియు ఎక్కువసేపు ఉంచాల్సిన అవసరం ఉండదు. ఈ విధంగా, టర్నిప్ జ్యూస్ చలికాలంలో మెహందీని అప్లై చేయడానికి కూడా చాలా మంచిది.

**ఆమ్లా నీటితో మెహందీని వేయండి**

చలికాలంలో హెన్నాను అప్లై చేయడం ద్వారా చలిని నివారించడంలో ఆమ్లా నీరు చాలా సహాయపడుతుంది. ఎందుకంటే ఉసిరి నీళ్లతో మెహందీ రంగు జుట్టు మీద త్వరగా వ్యాపిస్తుంది. దీని కోసం, ఉసిరికాయను నీటిలో వేడి చేసి, నీరు గోరువెచ్చగా ఉన్నప్పుడు, అందులో హెన్నా మిక్స్ చేసి జుట్టుకు పట్టించాలి. తర్వాత నలభై నిమిషాల తర్వాత జుట్టు కడగాలి.

# క్యాన్సర్ పేషెంట్స్ పుట్టగొడుగులు ఎందుకు తినాలో తెలుసా..?




పుట్టగొడుగులు.. వీటిని వెజిటేరియన్స్ నాన్‌వెజ్ అని అంటారు. వెజిటేరియన్స్‌కు ప్రొటీన్ అందించే సూపర్ ఫుడ్. మష్రూమ్స్‌లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో విటమిన్-బి1, బి2, బి9, బి12, విటమిన్-సి, విటమిన్-డి2 ఉంటాయి. పుట్ట గొడుగుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచేందుకు సహాయపడతాయి. క్యాన్సర్ నుంచి రక్షణ పొందడానికి, క్యాన్సర్ ట్రీట్మెంట్ తీసుకునే వ్యక్తులు.. వారి డైట్‌లో పుట్టగొడుగులు చేర్చుకోవాలని నిపుణులు అంటున్నారు. క్యాన్సర్ పేషెంట్స్ వారి ఆహారంలో పుట్టగొడుగులు ఎందుకు చేర్చుకోవాలి.?

**దాని ఇమ్యునోమోడ్యులేటరీ లక్షణాల కారణంగా..**

పుట్టగొడుగులను క్యాన్సర్ పేషెంట్స్‌కు సిఫార్సు చేయడానికి గల మొదటి కారణం దాని ఇమ్యునోమోడ్యులేటరీ ప్రభావాలు. పుట్టగొడుగులలో బీటా-గ్లూకాన్స్ ఉంటాయి. ఇది రోగనిరోధక వ్యవస్థ ప్రతిస్పందనను మెరుగుపరచే.. పాలిసాకరైడ్. రోగనిరోధక వ్యవస్థను బలహీనపరిచే కీమోథెరపీ లేదా రేడియేషన్ వంటి చికిత్సలు చేయించుకుంటున్న క్యాన్సర్ రోగులకు, వారి ఆహారంలో పుట్టగొడుగులను చేర్చుకోవడం వారి శరీరం రక్షణ విధానాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది.

**యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి..**

శరీరంలో దీర్ఘకాలిక మంట కారణంగా.. క్యాన్సర్ ముప్పు పెరుగుతుంది, వ్యాధి కూడా పెరిగే ప్రమాదం ఉంది. పుట్టగొడుగలలోని రీషి, మైటేక్ వంటి రకాలకు సమ్మేళనాల్లో శోథ నిరోధక లక్షణాలు ఉంటాయి. మష్రూమ్స్‌లో ట్రైటర్పెనాయిడ్స్, పాలీశాకరైడ్స్ వంటి బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఉంటాయి, ఇవి శరీరంలో మంటను తగ్గించడానికి తోడ్పడతాయి. పుట్టగొడుగులు క్యాన్సర్ పెరుగుదలకు ప్రతికూల వాతావరణాన్ని సృష్టించగలవు.

**యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి..**

పుట్టగొడుగులలో సెలీనియం, విటమిన్ సి, వివిధ పాలీఫెనాల్స్‌తో సహా యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు శరీర కణాలను దెబ్బతీసే, క్యాన్సర్ అభివృద్ధికి దోహదపడే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. యాంటీఆక్సిడెంట్ రక్షణను అందించడం ద్వారా, పుట్టగొడుగులు క్యాన్సర్ చికిత్సలు, ఇతర కారకాల వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడి నుంచి ఆరోగ్యకరమైన కణాలను రక్షించడానికి సహాయపడతాయి. వీటిల్లో ఎర్గోథియోనీన్ అనే యాంటీఆక్సిడెంట్ దండిగా ఉంటుంది. ఇది క్యాన్సర్ నివారణకు తోడ్పడుతుంది.

**శరీరాన్ని ఒత్తిడికి అనుగుణంగా మార్చడంలో సహాయపడతాయి..**

రీషి, కార్డిసెప్స్ వంటి రకాల పుట్టగొడుగులను అడాప్టోజెన్‌లుగా పరిగణిస్తారు. అడాప్టోజెన్‌లు అనేవి శరీరం ఒత్తిడికి అనుగుణంగా, సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడే పదార్థాలు. క్యాన్సర్ చికిత్స సమయంలో శారీరక, మానసిక ఒత్తిడితో బాధపడే క్యాన్సర్ పేషెంట్స్ పుట్టగొడుగులు తీసుకుంటే మేలు జరుగుతుంది.

**క్యాన్సర్ కణాల పురోగతిని అడ్డుకుంటాయి..**

యాంజియోజెనిసిస్ అనేది కొత్త రక్త నాళాలు ఏర్పడే ప్రక్రియ, ఇది కణితుల పెరుగుదల, వ్యాప్తిలో కీలక పాత్ర పోషిస్తుంది. షిటేక్, మైటేక్ వంటి కొన్ని పుట్టగొడుగులు యాంజియోజెనిసిస్‌ను నిరోధించే వాటి సామర్థ్యంపై అధ్యయనం జరిపారు. పుట్టగొడుగులలోని కొన్ని సమ్మేళనాలు కణితులకు రక్త సరఫరాలో జోక్యం చేసుకుంటాయని, వాటి పెరుగుదల సామర్థ్యాన్ని పరిమితం చేస్తుందని ఈ పరిశోధనలు సూచిస్తున్నాయి.

**పోషకాలు సమృద్ధిగా ఉంటాయి..**

పుట్టగొడుగుల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. వీటిలో విటమిన్-బి1, బి2, బి9, బి12, విటమిన్-సి, విటమిన్-డి2, సెలీనియం, కాపర్ వంటి పోషకాలు ఉంటాయి. ట్రీట్మెంట్ ఇవి వారికి పోషకాలను అందించడానికి తోడ్పడతాయి.

# బొప్పాయి పండు గింజల్ని నానబెట్టి పరగడపున తింటే ఈ సమస్యలన్నీ దూరం



బొప్పాయి పండు చాలా రుచిగా ఉంటుంది. దీనిని తినడానికి చాలా మంది ఇష్టపడతారు. కేవలం ఈ పండు మాత్రమే కాదు. ఈ పండు విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ, మనం పండు తింటే ఆ విత్తనాలను పడేస్తాం. కానీ వీటిని కూడా తీసుకుంటే చాలా సమస్యలు దూరమవుతాయి. వాటిని ఎలా తీసుకోవాలి. తింటే ఏమవుతుందో తెలుసుకోండి.

**ఎలా తీసుకోవాలి..**

ఈ గింజల్ని నానబెట్టి ఉదయాన్నే పరగడపున తాగాలి. వీటిని తాగడం వల్ల బాడీ, బ్లడ్‌ని క్లీన్ చేస్తుంది. ఇమ్యూనిటీని పెంచుతుంది. గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. అంతే కాదు బరువు కూడా తగ్గుతారు.

**జీర్ణ వ్యవస్థకి మంచిది..**

బొప్పాయి పండు గింజల్ని నానబెట్టి ఆ నీటిని ఖాళీ కడుపుతో తీసుకుంటే మనకి ఫైబర్ అందుతుంది. ప్రేగు కదలికలు మెరుగవుతాయి. దీంతో మలబద్ధకం దూరమవుతుంది. బొప్పాయి పండ్ల గింజల్ని తంటే జీర్ణ సమస్యలు దూరమవుతాయి.

**టాక్సిన్స్..**

బొప్పాయి గింజల్లోని కొన్ని పదార్థాలు మన బాడీలోని టాక్సిన్స్‌ని బయటికి పంపుతాయి. దీంతో మన బాడీ క్లీన్ అవుతుంది. కాలేయ పనితీరు మెరుగవుతుంది. నానబెట్టిన బొప్పాయి గింజల నీటిని తాగితే బాడీ, కాలేయ సమస్యలు తగ్గుతాయి.

**ఇమ్యూనిటీ..**

పరగడపునే ఈ నీటిని తాగితే ఇమ్యూనిటీ పెరుగుతుంది. బొప్పాయి గింజల్లోని యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ సి ఇమ్యూనిటీని బలంగా చేసి ఇన్ఫెక్షన్స్ దూరమవుతాయి.

**బరువు తగ్గడం..**

బొప్పాయి గింజల తీసుకుంటే ఊబకాయ సమస్య తగ్గుతుంది. ఈ గింజల నీటిని పరగడపున తాగితే నడుము ప్రాంతంలోని కొవ్వు కరిగి కడుపు నిండిన ఫీలింగ్ వస్తుంది. దీని వల్ల జంక్ ఫుడ్ తినకుండా ఉంటారు. దీని వల్ల జీర్ణశక్తి, జీవక్రియకి మంచిది. మొత్తం బరువుని కంట్రోల్ చేయడంలో హెల్ప్ చేస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..**

బొప్పాయి గింజలని నానబెట్టి తింటే మన రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది. ఇది గుండె జబ్బులకి చాలా మంచిది. హృదయ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. చిన్న వయసులోని గుండె సమస్యలు రాకుండా ఉండేందుకు వీటిని తీసుకుంటే చాలా మంచిది.

**నీటిని తయారు చేయడం..**

ముందుగా పండిన బొప్పాయి పండును తీసుకుని బయటికి తీసి నీటితో బాగా కడగాలి.

వీటిని రాత్రంతా నీటిలో నానబెట్టాలి.

పరగడపున ఉదయాన్నే తాగాలి.

కావాలంటే కొద్దిగా తేనెతో కలిపి తీసుకోవచ్చు.

ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ముందుగా డాక్టర్‌ని సంప్రదించండి.

# ఉసిరి- ఆరోగ్య సిరి..!





గుండె సమస్యలకు పరిష్కారం కూడా ఈ ఉసిరిలో దాగి ఉంది. ఈ పండు హృదయాన్ని ఆరోగ్యంగా, సజీవంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది కాకుండా, కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉసిరికాయ తినాలని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఇది చక్కెరను అదుపులో ఉంచుతుంది.

ఉసిరికాయ జీర్ణశక్తిని పెంచడానికి కూడా సహాయపడుతుంది. మలబద్ధకం సమస్య ఉన్నవారు ఉసిరికాయను క్రమం తప్పకుండా తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. ఆమ్లాలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మంపై నల్ల మచ్చలను తొలగించడంలో సహాయపడతాయి. మొటిమల సమస్యలను నయం చేయడంలో కూడా ఉసిరి ముఖ్యపాత్ర పోషిస్తుంది.

ఉసిరిలో విటమిన్- సి ఎక్కువ ఉంటుంది. దీనివల్ల మన రోగ నిరోధక శక్తి పెరగడమే కాకుండా చర్మం ఆరోగ్యంగా ఉండేందుకు తోడ్పడుతుంది. మన శరీరానికి హాని చేసే ఫ్రీ రాడికల్స్, ఇతర కణాల్ని తొలగించడంలో ఉసిరి సాయపడుతుంది. శరీరం లోపల జరిగే నష్టాల నుంచి కోలుకోవడానికి ఉసిరి సాయం చేస్తుంది. ఉసిరికాయ జుట్టుకు కూడా చాలా మంచిది. ఇది జుట్టు మూలాలను బలపరుస్తుంది. డ్రై హెయిర్ సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.

ఆహారం తిన్న తర్వాత ఉసిరిని తింటే జీర్ణ సంబంధమైన సమస్యలు దూరమవుతాయి. ఉసిరిలో అధిక శాతంలో ఏ-విటమిన్ కూడా ఉండటం వల్ల కళ్లకు మేలు జరుగుతుంది. రోజుకి 20 మిల్లీలీటర్ల ఆమ్లా జ్యూస్ లేదా 1-2 టేబుల్ స్పూన్ల ఎండు ఉసిరిని తీసుకోవచ్చు. ముఖ్యంగా పిల్లల చేత ఉసిరిని తినిపించడం వల్ల చలికాలంలో వచ్చే జలుబు, దగ్గు లాంటి సమస్యలు రాకుండా నివారించవచ్చు.

ఉసిరిలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మిశ్రమాలుంటాయి. మహిళల్లో ఎదురయ్యే నెలసరి సమస్యలు తగ్గించడం, ప్రత్యుత్పత్తి వ్యవస్థ సక్రమంగా పనిచేయడంలో ఉసిరి సాయపడుతుంది. రోజూ ఒక ఉసిరి కాయ తింటే కఫం సమస్యలు తగ్గుతాయని, పరగడుపున ఒక స్పూను ఉసిరి పొడిని నీళ్లలో కలుపుకుని తాగితే ఎన్నో ఆరోగ్యప్రయోజనాలు చేకూరుతాయని వైద్యులు అంటున్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సమన్వయంతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి



**తిరుపతి, (విశాఖ సమాచారమ్):** మన దేశంలో పంచాయత్ రాజ్ వ్యవస్థలు దేశ పరిపాలన వ్యవస్థకు ప్రజా స్వామ్యానికి మౌలిక నిర్మాణాలు. ఇంత పెద్ద దేశం లో ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి, ప్రజల ఆకాంక్షలకు, నిత్య జీవన అవసరాల యాజమాన్యానికి పంచాయతీ రాజ్ వ్యవస్థలు ఆధారాలు అని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు.

పంచాయతీలలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన- ఆరోగ్యకర గ్రామం సాధన " అనేటువంటి థీంలో భాగంగా తిరుపతి లో నిర్వహిస్తున్న జాతీయ వర్క్ షాప్ లో అయన పాల్గొన్నారు.

అనంతరం అయన మాట్లాడుతూ గ్రామ పంచాయతి వార్డ్ సభ్యుని స్థాయి నుండి గ్రామాల్లో అభివృధి పై దృష్టి సారించడం ద్వారానే ప్రజలు తనని ఉప సర్పంచ్ గా, సర్పంచ్ గా, మండల పరిషద్ సభ్యుడుగా , మండల పరిషద్ ఉప అధ్యక్షుడుగా, అధ్యక్షుడుగా, జిల్లా ప్రజా పరిషద్ సభ్యుడుగా నిలబెట్టారని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి తన జీవితంలో గత 40 సంవత్సరాలుగా పంచాయతీరాజ్ వ్యవస్థలో పెరిగానాని తెలిపారు.

ఆరోగ్యకర గ్రామం అమలులో కీలకం వివిధ శాఖల మధ్య కన్వర్జెన్స్ , ముఖ్యం గా పంచాయతి రాజ్ , ఆరోగ్య శాఖ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ ల మధ్య సమన్వయము అవసరమని, ఆరోగ్య కరమైన గ్రామాలకు ముందస్తు అవసరాలుతెలియజేసారు.

1. పరిశుభ్ర మైన నీరు ,పారిశుద్యం, మురుగు నీటి వ్యవస్థల నిర్వహణ , పీహెచ్‌సీ ద్వారా సేవలు , దోమల బ్రీడింగ్ అరికట్టడం.

2. అంగన్ వాడీలు మరియు పాటశాలల ద్వారా పిల్లలకు మరియు గర్భిణీలకు అనుభంద పౌష్టిక ఆహారం.

3. ఆరోగ్య మౌలిక సదుపాయాలు , టెలి మెడిసిన్, అందుబాటులో ఆరోగ్య సదుపాయాలు, ఆరోగ్య విద్య.

4. మంచి రోడ్ కనెక్టివిటి, సమర్థ ప్రజా పంపిణీ విధానం, వివాహ వ్యవస్థ , గర్భ దారణ లపై అవగాహన , కౌమార ఆరోగ్యం (పౌష కాహారం , సానిటరీ నాప్కిన్ వాడడం, సురక్షితంగా నిర్మూలించడం, తల్లి పిల్లలకు రోగ నిరోధత).

5. అంటు వ్యాధులకు చికిత్స ,నివారణ, అంటు వ్యాధులు కానివి జీవన శైలి వల్ల వచ్చే వ్యాధులు (మధుమేహం, క్యాన్సర్ లాంటి) చికిత్స నివారణ, మానసిక ఆరోగ్యం వైకల్యాలకు సంబంధించిన వ్యాధులు మొదలైనవి.

ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం గ్రామ పంచాయతీల్లో "జగనన్న ఆరోగ్య ఆరోగ్య సురక్షతో " పటిష్ట చర్యలు తీసుకుందని, చెప్పారు.

సియం జగన్ ప్రవేశపెట్టిన వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలు రాష్ట్రంలో గ్రామ పంచాయతీలలో 10,032 వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలను ను నిర్మించడం జరిగిందని, ఈ కేంద్రాలలో ఒక కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్. ఒక ఎఎన్ఎం, 3-4 ఆశా వర్కర్ లు పని చేస్తున్నారని, 14 రకాల డయాగ్నస్టిక్ సేవలు, 105 రకాల మందులు ఈ కేంద్రాలలో అందుబాటులో ఉంచామని, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రాష్ట్రం లోని అందరు పేదలకు 25 లక్షల వరకు ఖర్చు అయ్యే 3255 వ్యాధులకు ఉచిత చికిత్స అందజేస్తున్నామని తెలిపారు.

ఈ 3 రోజుల వర్క్ షాప్ ద్వారా ఒక సమగ్రమైన ఆరోగ్య పంచాయతి అభివృద్ధి ప్రణాళికకు కావలసిన విధానాలు రూప కల్పన జరిగి ప్రజలు పంచాయతీలు పరిపుష్టం అయ్యి " సంపూర్ణ ఆరోగ్య భారతం " ఏర్పడడానికి దోహద పడాలని మంత్రి కోరారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ సహాయ మంత్రి కపిల్ మొరేశ్వర్ పాటిల్ , కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి వివేక్ భరద్వాజ్ ,స్పెషల్ చీఫ్ సెక్రెటరి పంచాయతి రాజ్ శాఖ ఆంధ్ర ప్రదేశ్ బుడితి రాజ శేఖర్ , అదనపు కార్యదర్శి , కేంద్ర పంచాయతి రాజ్ శాఖ చంద్ర శేఖర్ , జాయింట్ సెక్రెటరి పంచాయతి రాజ్ శాఖ వికాస్ ఆనంద్, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన పంచాయతీ రాజ్ ప్రజా ప్రతినిధులు , అధికారులు , వివిధ శాఖల అధికారులు , ఇతర ప్రజా ప్రతినిధులు , పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తెలుగు జాతి గౌరవాన్ని చాటి చెప్పిన ఎన్టీఆర్ అని టిడిపి నేతలు పేర్కొన్నారు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28 వ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతన వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్టీ రామారావు రాజకీయాల్లోకి వచ్చిన తొలి రోజుల్లో ప్రభంజనం సృష్టించారని అన్నారు ఆయన రాష్ట్రం ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించారని ఆయన చేసిన సేవలను యాడారు తొలుత ఆయన విగ్రహానికి మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పార్లమెంట్ ఇన్చార్జ్ ఎమ్ భరత్ శాసనసభ సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు గణబాబు శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గండి బాబ్జి జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ జి వి ఎమ్ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ చోడే పట్టాభిరామ్ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉన్న అయన విగ్రహానికి పూలమాలలు వేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు రక్తదానం చేసిన వారిని అభినందించారు.

# సేవ చేసే అంగన్వాడీలను హెచ్చరిస్తారా ?




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తమ హక్కుల సాధన కై పోరాటం చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను హెచ్చరిస్తారని వాళ్ళ సహేతుక డిమాండ్లను తక్షణం పరిష్కరించా లని తెలుగు దేశం పార్టీ నాయకుడు ఆడారి కిషోర్ కుమార్ డిమాండ్ చేశారు విశాఖపట్నం జీవీఎంసీ గాంధీ విగ్రహం దగ్గర అంగన్ వాడి కార్యకర్తలు నిర్వ హిస్తున్న నిరసన శిబిరంకు ఆయన సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా దృక్పథానికి నిదర్శనం అంగన్వాడీలు వాళ్ళని గౌరవంగా చూసుకోవాలని అధికారు లకు సూచించారు భారత దేశంలో అత్యంత ఓర్పు,సహనం,శక్తి ఉన్న వాళ్లు మహిళలేనన్నారు భారత దేశంలో గ్రామ స్థాయి నుంచి అన్ని ప్రభుత్వ సర్వేలు,సంక్షేమ పథకాలు పంపిణీ సహా అన్ని పనులూ కేవలం అంగన్వాడిలకే చెప్తారని అలాంటిది వాళ్ళ కనీస డిమాండ్లను నెరవేర్చక పోవడం పాలకుల నిర్లక్ష్యం అన్నారు ఈ రాక్షస పాలన లో ఏ ఒక్క ప్రభుత్వ విభాగం కూడా సంతృప్తి గా లేవని నాలుగున్నరేళ్ళ కాలంలో హామీలు అన్ని తుంగలోకి తొక్కా రని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి టిడిపి నాయకులు భాస్కర్ మరియు మహేష్ పార్టీ కార్యకర్తలు మరియు మండల పరిధిలోని అంగన్ వాడి కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** విశ్వవిఖ్యాత నట సార్వభౌమ డాక్టర్ పద్మశ్రీ కీర్తిశేషులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగాపార్వతీపురం నందమూరి అభిమాన సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు యడ్ల శ్రీను, శెట్టి నారాయణ ఆధ్వర్యంలో అభిమానులతో కలసి పార్వతీపురం పాత బస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అభిమాన సేవా సంఘం అధ్యక్షులు మజ్జికృష్ణారావు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగువాడి వాడి,వేడి ప్రపంచానికే చాటి చెప్పిన చరిత్ర పురుషుడని, ఎన్నో సంక్షేమ పథకాలు,రాష్ట్ర అభివృద్ధి పునాదివేసిన మహెూన్నత వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అభిమానులు పాకల సన్యాసిరావు, ఇజ్జరాపు శ్రీనివాసరావు, రౌతు చిన్నారావు,తోట నాగరాజు, వినయ్, కాకర్ల గంగరాజు,రెడ్డి వెంకటప్రసాద్ .పాల్గొన్నారు.

# వెయ్యి మంది బాలకృష్ణలు, చంద్రబాబులు వచ్చినా జూనియర్ ఎన్టీఆర్ ను ఏమీ చేయలేరు: కొడాలి నాని

నారా లోకేశ్ కోసం జూనియర్ ఎన్టీఆర్ ను సర్వనాశనం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ వైసీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొడాలి నాని మండిపడ్డారు. ఈరోజు ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీలను తొలగించినట్టుగా కొన్ని మీడియా ఛానళ్లలో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కొడాలి నాని గుడివాడలో మీడియాతో మాట్లాడుతూ వాళ్లది నీచాతి నీచమైన బుద్ధి అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వెయ్యి మంది చంద్రబాబులు, బాలకృష్ణలు వచ్చినా జూనియర్ ఎన్టీఆర్ ను ఏమీ చేయలేరని అన్నారు. ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచినవారు ఆయన వర్ధంతిని చేయడం ఏమిటని కొడాలి నాని ఎద్దేవా చేశారు. ఓట్ల కోసం ఎన్టీఆర్ వర్ధంతిని చేస్తున్నారని విమర్శించారు. గతంలో ఎన్టీఆర్ ను గద్దె దింపిన బాలకృష్ణ ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీల మీద పడ్డారని మండిపడ్డారు. రాజమండ్రి సెంట్రల్ జైలు చంద్రబాబును రారమ్మని పిలుస్తోందని అన్నారు. తన కొడుకునే సీఎం చేయాలనేదే చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఎన్టీఆర్ విగ్రహానికి కొడాలి నాని నివాళి అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన పైవ్యాఖ్యలు చేశారు. జగన్ పక్కన పెట్టేసిన నేతలే చంద్రబాబును కలుస్తున్నారని అన్నారు.

# స్వర్గమాత - తాత్విక గీత

**-షేక్ రియాజుద్దీన్ అహమద్,**
విశ్రాంత తెలుగు పండితులు, **అనంతపురము,**
ఆంధ్రప్రదేశ్, **చరవాణి** : 9441983007

వెయ్యేళ్ల చరిత్ర కలిగిన తెలుగు సాహిత్య వికాసానికి ఎందరో కవులు, రచయితలు, పరిశోధకులు కృషి చేశారు, చేస్తున్నారు. వారిలో డాక్టర్ ఉమర్ అలీషా గారు ఒకరు.

శ్రీ విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠ షష్టమ పీఠాధిపతులైన బ్రహ్మర్షి డా. ఉమర్ ఆలీషా సద్గురువర్యులు 28 ఫిబ్రవరి 1885న మొహియుద్దీన్ బాద్షా, చాంద్ బీబీ పుణ్యదంపతులకు జన్మించారు. వీరు 50కు పైగా రచనలు చేసి పాఠకలోకానికి దేశభక్తి, ఆధ్యాత్మిక భావాన్ని కలిగించారు. "స్వర్గమాత" తాత్విక పద్యకావ్యాన్ని 1917వ సంవత్సరంలో రచించి, 1918వ సంవత్సరంలో ముద్రించారు. 31 శీర్షికలతో "ఐహిక నిరసనము"తో ఆరంభమై "సమాప్తము"తో ముగుస్తుంది. మహ్మదు రసూలు, శ్రీయాఖైలలిష, కహెనె షా వలి, మొహియుద్దీన్ బాద్షా గురువులను స్తుతించారు. "స్వర్గమాత"ను తల్లి దాన్వియాంబిక గారికి అంకితమిచ్చారు. డా. ఉమర్ ఆలీషాగారి తండ్రి శ్రీ మొహియుద్దీన్ బాద్షా గురువర్యుల వద్ద ఆధ్యాత్మిక విద్యాభ్యాసార్థమై వేలాది మంది శిష్యులు వచ్చి చేరారు. గొప్పవారైన రామానుజులు, వెంకటరత్నమను శిష్యులు కోరగా 'స్వర్గమాత' అను గ్రంథాన్ని భక్తితో వ్రాశానని (203వ పద్యంలో) పేర్కొన్నారు. ఈ గ్రంథం మిక్కిలి ఉత్కృష్టమైంది. రసపూర్ణమైంది. శ్రేష్ఠ భక్తులైన వారందరికీ శాశ్వతమైన ముక్తి మార్గం కలిగిస్తుంది.

"ఈ స్వర్గమా యనెడు
భాస్వద్విజ్ఞాన తత్త్వభావ గ్రంథం
బస్వల్పము రసపూర్ణము
భాస్వరతారకము నిల్చు
పరమభక్తులకు శాశ్వత ముక్తి తెఱవు నెల్లరకు
దురవగాహమైన దుర్బోధలను విడిచి
పరమ సాత్త్వికబోధ పరమ సాధకము గాన"

**(స్వర్గమాత పద్యం-205)**

ఆచార్య షేక్ మస్తాన్ గారు ఉమర్ ఆలీషా గారు రచించిన అన్ని ప్రక్రియలను "తెలుగు సాహిత్యం - ముస్లింల సేవ" అను సిద్ధాంత గ్రంథంలో పరిచయం చేశారు. "స్వర్గమాత" తాత్విక పద్యకావ్యాన్ని గూర్చి చెప్తూ "ఐహిక అనందాలు శాశ్వతం కావనీ వాటికై పాకులాడకుండా భగవంతుణ్ణి ధ్యానించి అతనిలో ఐక్యమొందడం మానవుని కర్తవ్యం" అని బోధించారు. కవి గారు మానవాళిలో దైవభక్తిని ఉద్భవింపజేశారన్నారు. మృదుమధురమైన శైలిలో ముక్తిమార్గాన్ని చూపించారన్నారు.

ఆచార్య యన్.బి. తమ్మిరాజు గారు "డాక్టర్ ఉమర్ ఆలీషా గారి కావ్య కిరణావళి"లో "స్వర్గమాత - తాత్విక గీత" అనే శీర్షికలో క్రింది విధంగా...

"ఈ గ్రంథం యొక్క శీర్షికలో "స్వర్గము", "మాత" అనే రెండు పదాలున్నాయి. స్వర్గము అంటే సాయుజ్యుల స్థానమని, అచట సకల భోగైశ్వర్యములు అనుభవించుచు సుఖసంతోషములతో గడపవచ్చని చెబుతారు. "మాత అంటే తల్లి, తల్లి సంతానం ఉన్నత స్థాయిని పొందాలనే కోరికతో ఉగ్గుపాలతోనే మంచిచెడులు, సత్ప్రవర్తన, దైవభక్తి వంటివన్నీ నేర్పుతుంది. ఆ మాత వలె ఈ స్వర్గమాత కూడా అర్థవంతము, ఆచరణీయము దైవదర్శనమునకు తోడ్పడు పద్యాలలో నిండి ఉంది. ఈ కందార్థములను అర్థము చేసుకొని ఆచరించినట్లైతే ఇహలోకమందు తల్లీబిడ్డల బ్రతుకు తెఱువుకి సుఖసంతోషములకు బాటలు వేసినట్లు" అని అభిప్రాయపడ్డారు.

బుద్ధిమంతులై సతము, శాశ్వతము అయినట్టి పుణ్యస్థానం కొరకు (పరబ్రహ్మను చేరుట కొరకు) ప్రయత్నించుట యుక్తమంటూ...

బ్రతుకనునది క్షితిపై మన
కతీయల్పము తామరాకునందలి జలమ
ట్లతిచలితము మేఘంబుల
గతి ప్రతినిమిషంబు మాఱు
గతులు లేవండి తను తాఉగనదుర్గతులు లేవండి
మతిమంతులై పుణ్య గతికై యత్నించుట
సతము శాశ్వత పదము నితర మేదైనను" మనిషి

మనుగడను గూర్చి తెలిపారు.

కర్మలను నశింపజేసికొని మరణించిన మోక్షం సిద్ధిస్తుందని మోక్షమార్గం కొరకు వెదకాలంటారు (పద్యం-4), "సర్వేశ్వరుని గొల్చి సాయుజ్యమును పొందు" అంటారు (పద్యం-9),

ఓంకార ధ్యానమార్గం తెలియకపోతే, ఈ సంసారంలో భార్యాపుత్రుల యందలి కోరికలతో నూరేండ్ల కాలమైన వృథాగా గడిచి పోతుందంటారు (పద్యం-20), 'జీవాత్మయే పరమాత్మ' అనే మార్గాన్ని గ్రహించి అజ్ఞానంతో కూడిన సంసార సాగరాన్ని దాటి ముక్తిని పొందాలంటారు. శ్రీ అఖైలలీషా గురువరేణ్యులు ఉపదేశించిన మంత్రాన్ని ధ్యానించాలంటారు (పద్యం -23).

ఆత్మజ్ఞానం కలవారికి జీవుడు, ఈశ్వరుడు ఒక్కటే అని
"జీవుడే భగవంతుడని
దేవుండని పలుకుచున్న దేవుండగునా?
జీవుడు జననము మృతి గల
భావముతో నుండె గాదె
పరికించి చూడు అని ప్రశ్నింప బలికెద నేడు
నరుడు నారాయణుడిరువురొక్కటే మాట
వరుస వేరుగాని వస్తువొక్కటే ఆత్మ" (పద్యం-29)

అంటారు.

సత్యాన్నే పలకాలని, పాపపు పనులు చేయకూడదని, ఇతరులు ధనాన్ని ఆశించకూడదని క్రింది పద్యం ద్వారా తెలిపారు.

తొలుత గుణంబులు పట్టగ
వలయును నా వెనుక సత్యవాక్యము లెపుడున్
బలుకగ నేర్వగ వలయును
కలుషంబులు గలుగు పనులు
గావింపవలదు పరధనములను గామింపజనదు.
ఆ వెనుక సాధింపగా వలయు తత్త్వము
చావు పుట్టుక లేని తావు వచ్చును చెడ్డ (పద్యం-41)

జీవునికి నాశనం లేదు. తన మనస్సంకల్పం వలన శరీరం వస్తూపోతూ ఉంటుంది. ఈ శరీరం నశించినా ఆత్మకు మాత్రం చావు లేదంటారు కవి గారు (పద్యం-55)

పారమార్థిక చింతను జారవిడువరాదని
"దారిద్ర్యమందు నరులకె యీ సంసారమనరాదు
తీరని శ్రమలు చేకూరు చుండినగాని
పారమార్థిక చింత జారవిడువగ రాదు" అని

తెలియజేశారు.

"యోగము" శీర్షిక ద్వారా ఇంద్రియ నిగ్రహం సాధించిన గాని ముక్తి లభించనేరదంటారు (పద్యం-63) కోపాన్ని వదలి తన శరీరాన్ని తన అదుపులో ఉంచుకుంటే తనలోని ఆత్మ తేజస్సు తనకే తెలుస్తుందంటారు (పద్యం -66)

**జ్ఞానియైన మహనీయుడు గూర్చి.....**

జనులాడెదు నిందాస్తుతు
లను తలపోయడు వధూవిలాసములకు వాం
ఛనిడదు ధనదారైషణ
మున మోసంబైన వాని
ముట్టబోవదుగా యొరులను ధనము బోయి యడుగడుగా
అట్టివాడె జ్ఞానియైన మహనీయుండు
మెట్టిన చోటెల్ల మేలు గూర్చును గాని" (పద్యం-84)

అని తెలుపుతూ అతడు అడుగుపెట్టిన చోటంతా మేలు గలుగుతుంది.

ఎల్లప్పుడు మంత్రాన్ని మననం చేసినట్లైతే మనసుకు శక్తి చేకూరుతుందంటారు (పద్యం -89).

బ్రహ్మకూడ ప్రకృతిలో అంతర్భాగంగా ఉంటుందంటారు (పద్యం-118), బ్రహ్మ విద్యను విడువకూడదు (-135)

విషయలోలుడు, నియమాలు పాటించని వాడు, శత్రుభయం కలిగిన వాడు, దయలేని వాడు, చెడు నీతి కలవాడు చివరకు ముక్తపొందలేడు (పద్యం-152).

వేదములు చదువుకొన్నానని విఱ్ఱవీగకూడదు. దేహేంద్రియాలను సమాధి స్థితి యందుంచి హరిని సాధించాలని క్రింది పద్యం ద్వారా తెలిపారు.

"సర్వము కైవల్యం బవ
వర్గం బనిపలుకునట్టి పదువులు ముక్తి
నిర్గత కర్మలకును సుప
సర్గలుగా నిశ్చయించి
సాధింపవలయు సద్గతికై యామోదింపవలయు
వేదపాఠము జేసి విఱ్ఱవీగిన గాదు
అది దేహేంద్రియ సమాధి బొంది హరిని

హరిని పూజించినట్లయితే అప్పుడతడే నిన్నెత్తుకుని సంసార సముద్రాన్ని దాటిస్తారని తెలిపారు (-169)

కవి గారి పూర్వీకులు జ్ఞానమే పరమాత్మ, పరమాత్మయే నీవని తెలియజేశారంటారు.

మా తాతయు దండ్రియు వి
ఖ్యాత చరిత్రులు ప్రపంచ కల్యాణంబున్
జేతోవీధి దలంచియు
నీ తత్త్వమున కెట్టి యెఱుక లేదనరాదు
ఎఱుకయె పరమాత్మ పరమాత్మ నీవని (పద్యం-167)

ప్రతి అణువులోను ఈశ్వరుడున్నాడు అని గ్రహించి సంతోషపడాలంటారు (పద్యం -171)

**కాలం విలువ తెలుసుకోమంటూ.....**

నెఱసిన తలలోఉబువ్వుల
దురిమెదనా గడచినట్టి తొలిజాములకై
యఱచెదనా యెలుగెత్తియు
మఱచెదనా యిహసుఖంబు
మఱల రాగలనా యీ నాటకము తిరిగి చూచెదనా
తెరయెత్తి వేసి యా మరణమైదానమున
జరుగు వింతలు మీకు నెఱిగింపగలవా (పద్యం-197)

ఉమర్ ఆలీషాగారు ఇహలోకంలో నిత్యం ప్రవర్తితమౌతున్న కష్టసుఖాలను చక్కని ఉపమానాలతో, సమయోచితమైన సామెతలు, జాతీయాలతో పామరులకు సైతం సుబోధకమయ్యే మృదుమధుర శైలిలో భక్తులు, జ్ఞానులను గూర్చి వివరించి ముక్తిసాధనకు మార్గాన్ని సూచించారు.

డాక్టర్ అమర్ అలీషా సాహితీసమితి భీమవరం శాఖ వారు వర్ధంతి సభను భీమవరంలో నిర్వహిస్తూ పురస్కారాన్ని అందజేయడం ముదావహం. అలాగే రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను, పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రాలను అందజేస్తున్నారు. వారి సాహితీ సేవ అభినందనీయం.

అలాగే అనంత సాహితీవేత్తలు కూడా పురస్కారం, బహుమతులు అందుకోవడం విశేషం. అనంత సాహిత్య వికాసం, సాహితీ సుధ పుస్తకాలను వెలుగులోకి తీసుకరావడం ముదావహం.

తెలుగు సాహిత్య వికాసానికి సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి సద్గురువర్యులు ఆరవ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా గారు 1945 జనవరి 23న దివినలంకరించారు.

**(బహుముఖ ప్రజ్ఞాశాలి డా. ఉమర్ ఆలీషా 6వ పీఠాధిపతి 79వ వర్ధంతి సందర్భంగా వ్యాసం)**

## అలుపెరుగనిపోరాటం అంగన్వాడీ కార్యకర్తల పోరాటం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న 38వరోజు సమ్మె సిఐటీయు జిల్లా కోశాధికిరి గొర్లి వెంకటరమణ, ప్రోజక్టు లీడర్స్ సాలూరు గౌరీమణి, మద్రాపు అలివేలు ఆధ్వర్యంలో పార్వతీపురం కలక్టరు కార్యాలయం బయట సమ్మె జరుగుతోతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మాజి అంగన్వాడి నాయకులు ఉమా మాట్లాడుతు 38 రోజులుగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని, జీతాలు పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే సమ్మె చేస్తున్న వారికి ప్రభుత్వం నోటీసులు ఇచ్చి బెదిరింపు చర్యలకు పాల్పడటం సరైన పద్ధతి కాదని, అంగన్వాడీలకు జీతాలు పెంచేటంత వరకు సమ్మె కొనసాగిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్స్ పార్వతమ్మ, కే. రాజేశ్వరి, ఎం.గౌరీ, జయలక్ష్మి, రాజేశ్వరి, జ్యోతి, ధర్మవతి మరియు అంగన్వాడి వర్కర్స్ & హెల్పర్స్, మినీ అంగన్వాడీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయానికి మైక్ సెట్ వితరణ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం నాయుడుపాలెం మరియు ముత్యాలమ్మపాలెం గ్రామపంచాయతీ పరిధిలో పంచ గ్రామాలైన హనుమాన్ నగర్ వద్ద నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం అభివృద్ధి కొరకు పెదగంట్యాడ మండలం గంగవరం దిబ్బపాలెం గ్రామానికి చెందిన వాడమెదుల సింహాద్రి, భారతి దంపతులు 26 వేల రూపాయలు విలువ చేసే మైక్ సెట్ వితరణ చేసారు. ఈ మేరకు గురువారం తన కుమారుడు జన్మదినం సందర్భంగా వాడమెదుల సింహాద్రి భారతి దంపతులు ఆ మైక్ సెట్‌ను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లాలం అప్పలనాయుడు, సమ్మంగి సోమేశ్వరరావు, ఓలిశెట్టి అప్పలరాజు, ఈరుగుల లక్ష్మీప్రసాద్, కిలపర్తి అప్పల నాయుడు, కణితి చిన సోమేశ్వర రావు, సమ్మంగి చంటి, తదితరులు పాల్గొన్నారు.

## లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన అంగన్వాడీలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** అంగనవాడి కార్యకర్తలకి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 2 నోటీసులకు అంగన్వాడీ కార్యకర్తలు సమాధానం ఇచ్చారు. 18వ తేదీ ఉదయం 10 గంటలకు స్టేట్ బ్యాంకు నుంచి పోలీస్ స్టేషన్ మీదుగా ఐ సి డి ఎస్ ఆఫీసుకు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి కార్యకర్తలు, ప్రభుత్వం జనవరి తొమ్మిదవ తేదీన అంగనవాడి కార్యకర్తలు చేస్తున్నటు వంటి సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి జీవో నెంబర్ 2 నోటీసు ఇచ్చి పది రోజుల్లో సమాధానం ఇవ్వాలని కోరింది. అంగన్వాడి కార్యకర్తలు గురువారం ఐ సి డి ఎస్ ఆఫీసుకు చేరుకొని లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. అంగనవాడి కార్యకర్తలు చేస్తున్నటువంటి సమ్మె చట్ట బద్ధమైనదని, ప్రభుత్వానికి నెలరోజుల ముందు మా సమస్యలు పరిష్కరించాలని, లేనియెడల సమ్మె బాట పడతామని చెప్పి, అంగన్ అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత సమ్మెలోకి వెళ్లడం జరిగినది. తర్వాత ప్రభుత్వం పలుమార్లు సెర్చు చేసినప్పటికీ అంగన్వాడి కార్యకర్తలు డిమాండ్లను పరిష్కరించకపోగా అంగన్వాడీ కార్యకర్తలని భయభ్రాంతులకు గురి చేయటానికి జీవో నెంబర్ 2 నోటీసు విడుదల చేసింది. ప్రభుత్వం సమస్యల పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నది. గర్భవతులకు, బాలింతలకు, చిన్నపిల్లలకు ఎటువంటి హాని జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుంది. కావున ఇప్పటికైనా పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా జీతాలను పెంచి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ ఎస్ ఎస్ మూర్తి, ప్రాజెక్టు గౌరాధ్యక్షులు కే వెంకటలక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు శ్రీదేవి, పద్మ, లక్ష్మి, సెక్టర్ లీడర్స్ కోమలి, శ్రీదేవి, ఎస్వీ.లక్ష్మి, ధనలక్ష్మి, మొదలగు వారు పాల్గొన్నారు.

# రహదారి పనులకు అనుమతులు త్వరగా జారీ చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, ఆర్సిపి ఎల్ డబ్ల్యు రహదారి పనులకు అనుమతులు త్వరగా జారీ చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కోరారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా॥ కె.ఎస్. జవహర్ రెడ్డి స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గురువారం జిల్లా కలెక్టర్ లతో భూ రికార్డులు, జగనన్న ఆరోగ్య సురక్ష తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, ఆర్సిపి ఎల్ డబ్ల్యు రహదారి పనులు చేపట్టుటకు అనుమతులు కేంద్ర ప్రభుత్వ విభాగం నుండి పొందవలసి వస్తుందని, తద్వారా జాప్యం జరుగుతోందని అన్నారు. జాప్యం నివారించుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా॥ కె.ఎస్. జవహర్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష రిఫరల్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కంటి వెలుగు క్రింద కళ్లద్దాలు పంపిణీ వేగవంతం చేయాలని అన్నారు. అంగన్వాడీ డిమాండ్‌లలో పాలనా పరంగా అమలుకు ఇబ్బందులు ఉండే అంశాలు మినహా మిగిలిన దాదాపు అన్నింటినీ అంగీకరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి జి. కేశవ నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె. రాజ కుమార్, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డా॥ ఎం వినోద్, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి



**విజయనగరం:** లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. రాష్ట్రంలోని ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వడ్డీ రాయితీ జమ చేశారు. తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో గురువారం ఈ కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా జిల్లాలోని సుమారు 29,686 మంది లబ్ధిదారులకు రూ.301 కోట్లు వడ్డీ రాయితీ ని జమ చేశారు. దీనికి సంబంధించిన చెక్కును లబ్ధిదారులకు కలెక్టర్ అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పొదుపు సంఘాల ద్వారా ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.35 వేలను రుణంగా మంజూరు చేసిందన్నారు. వారికి వడ్డీ రాయితీ కింద జిల్లాలో రూ.3.01 కోట్లను సుమారు 29,686 మందికి జమ చేయడం జరిగిందన్నారు. ఇళ్లను పూర్తి చేయడానికి లబ్ధిదారులకు ప్రభుత్వం పలు రాయితీలను ఇస్తోందని చెప్పారు. ఉచితంగా ఇసుకను, సిమ్మెంటు, ఐరన్ కూడా సబ్సిడీ ధరపై సరఫరా చేస్తున్నామని చెప్పారు. అలాగే ఇచ్చిన రుణాలకు వడ్డీ రాయితీని కూడా ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు. వీటన్నిటినీ ఉపయోగించుకొని లబ్ధిదారులు తమ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాని కోరారు. ఇప్పటికే కాలనీల్లో త్రాగునీరు, విద్యుత్ లాంటి కనీస సదుపాయాలను కల్పించడం జరిగిందని, ఇళ్ల నిర్మాణం పూర్తి అయితే ఇతర మౌలిక వసతులను కల్పిస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శ్రీనివాస రావు, డి.ఇ.లు, ఏ.ఇ.లు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో క్యాలెండర్ ఆవిష్కరణ



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా క్యాలెండర్లు ఆవిష్కరణ జరిగినది. బ్లడ్ డొనేషన్ కార్యక్రమం, రాష్ట్ర నాయకులు గంటా నూకరాజు, డి ఏ ఎన్ రాజు, కారి అప్పారావు, దయ్యాల ఈశ్వరరావు, సీనియర్ నాయకులు సింగపల్లి అమ్మోరు, తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు పోలమ్మ, ఎల్లిపల్లి అప్పారావు (చంద్రబాబు నాయుడు ), మలపిల్ల రాజేంద్ర, వంశి, అక్రమణా ఆదినారాయణ, అనేక మంది సీనియర్ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## రాజీవ్ క్రీడా మైదానం నుండి కోట వరకు జరిగిన మారథాన్




**విజయనగరం:** సామాజిక సమతా సంకల్ప మహోత్సవాలలో భాగంగా సెట్విజ్ ఆధ్వర్యంలో గురువారం రాజీవ్ క్రీడా ప్రాంగణం నుండి గంటస్తంభం వరకు మారథాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రామానందం, సెట్విజ్ సిబ్బంది, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అచ్యుత కుమార్, యువత, వాకర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అంగన్వాడి సమస్యల పరిష్కారం చేయాలని 38 రోజుల నుండి సమ్మె కొనసాగుతుంది. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట మోకాళ్ళపై నిల్చని జగన్మోహన్ రెడ్డికి దండం పెడుతూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీదేవి మద్దతు ప్రకటించి మాట్లాడారు. పరిష్కారానికి ప్రభుత్వాన్ని చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యలు పరిష్కారం చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వేతనాలు పెంచాలి గ్రాట్యుయిటీ ఇవ్వాలి. మిగతా సమస్యలను పరిష్కారం చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు జి సత్యనారాయణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ, అంగన్వాడి ప్రాజెక్టు నాయకులు సిహెచ్ దేవి, ఎం రమణి, ఎస్ పార్వతి, రామలక్ష్మి, అరుణ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్టీఆర్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని చాటిచెప్పిన యుగపురుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దాడి రత్నాకర్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు అన్నారు. ఈ మేరకు అన్న ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని అనకాపల్లి ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డులో టీడీపీ యువ నాయకులు దాడి రత్నాకర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా యార్డులో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. దీనిలో భాగంగా మార్కెట్ యార్డులో గల కొలగార్లు, కలాసీలు, మహిళలకు సుమారు 500 మందికి దాడి రత్నాకర్ తన సొంత నిధులతో సమకూర్చిన దుప్పట్లు, ఒక కేజీ పంచదార ప్యాకెట్లు దాడి రత్నాకర్, పీలా గోవింద, బుద్ద నాగజగదీష్‌ల చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్.టి.ఆర్ ఆశయాలు కొనసాగించేందుకు ప్రతీ ఒక్కరూ పని చేయాలన్నారు. అలాగే కేవలం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందంటే అది ఎన్టీఆర్ ఘనతేనన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బడుగు బలహీనవర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎన్టీఆర్ పనిచేశారని, అందరికీ కూడు గూడు గుడ్డ కల్పించాలనే లక్ష్యంతో 2 రూపాయలకే కిలో బియ్యం, ఇళ్ల కాలనీలు, పింఛన్ ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. అలాగే మహిళలకు ఆస్తిలో వాటా, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు మొట్టమొదటగా కల్పించిన నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడిగా నిలిచిపోయారన్నారు. ఆయన ఆశయాలే మాకు స్ఫూర్తిగా వారి అడుగుజాడల్లో నడుస్తా మని తెలిపారు. తెలుగుజాతి ఔన్నత్యాన్ని నలుదిశలా వ్యాప్తి చేసిన ఎన్టీఆర్ మనమధ్య లేకపోవడం బాధాకరం అయినప్పటికీ, ప్రజల గుండెల్లో ఎప్పటికీ స్థిరస్థాయిగా నిలిచిపోయే అన్న ఎన్.టి.ఆర్ ఆశయాలు కొనసాగిస్తామని వారు అన్నారు. అలాగే టీడీపీ అధికారంలో వచ్చిన వెంటనే మార్కెట్ యార్డులో పనిచేస్తున్న కొలగార్లు, కలాసీలు, మహిళా కార్మికులకు అందరికీ అన్ సీజన్‌లో మత్స్యకారులకు ఏ విధంగా ఇస్తున్నారో అదేవిధంగా పింఛన్ అందించి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

యార్డులో పనిచేసే 20 మందికి సొంత నిధులతో వెయ్యి రూపాయల పింఛన్ అందిస్తాం అన్నారు.



అదే విధంగా ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో పనిచేసే కొలగార్లు, కలాసీలు, గుమస్తాలు, మహిళా కార్మికులకు సంబంధించిన నాలుగు విభాగాల్లో పనిచేస్తున్న వారిలో ఒక్కొక్క విభాగం నుంచి ఐదుగురు చొప్పున మొత్తం 20 మందికి ప్రతీ నెల ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున తన సొంత నిధులతో పింఛన్ అందజేస్తామని దాడి రత్నాకర్ హామీ ఇచ్చారు. ఈ పింఛన్‌కు ఎవరి అర్హులో మీ మీ సంఘాల వారు నిర్ణయించి జాబితా అందిస్తే వారికి ప్రతీనెల వెయ్యి చొప్పున పింఛన్ అందజేస్వామని రత్నాకర్ తెలిపారు. అలాగే రింగురోడ్డులో ఎన్టీఆర్ విగ్రహానికి, లక్ష్మినారాయణ నగర్‌లో గల డీవీఆర్ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి, కరెంట్ ఆఫీసు వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి రత్నాకర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**ఎన్టీఆర్ సీఎంగా తీసుకున్న నిర్ణయాలే నేడు దేశ వ్యాప్తంగా అమలవుతున్నాయి - ఎన్టీఆర్ జంక్షన్ వద్ద వేడుకల్లో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు**

మెయిన్ రోడ్డు ఎన్టీఆర్ జంక్షన్ వద్ద గల నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ మాజీ సీఎం ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా నిర్ణయాలు దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల్లో అనుసరించి పాలన సాగించారన్నారు. తండ్రి ఆస్థిలో మహిలలకు హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. ఎన్టీఆర్‌కు మంచిన పరిపాలన దక్షకుడు మరెవరూ లేవర్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దే అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ అడుగుజాడల్లోనే మాజీ సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. భవిష్యత్‌లో టీడీపీ యువనేత నారా లోకేష్ పార్టీకి దిక్సూచిలా నిలుస్తారన్నారు. చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నేతృత్వంలో మరో వంద రోజుల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి అవినీతిరహిత పాలన



అందిస్తారన్నారు. గత ఐదేళ్లలో అనకాపల్లి నియోజకవర్గంలో స్థానిక వైసీపీ నేతలు పలు అక్రమాలకు పాల్పడ్డారని, ఎంతో కాలంగా సాగు చేసుకుంటున్న రైతుల భూములను అన్యాయంగా లాక్కున్నారని, టీడపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ నాయకులు లాక్కున్న భూములను తిరిగి అప్పగిస్తామని దాడి వీరభద్రరావు పేర్కొన్నారు.

**టీడీపీ జిల్లా కార్యాలయంలో**

స్థానిక రింగులోగట టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్థింతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, టీడీపీ యువ నాయకులు దాడి రత్నాకర్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరుచూరి భాస్కరరావు, టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ కేకేవీఏ నారాయణరావులు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు మళ్ల సురేంద్ర, మాదంశెట్టి నీలబాబు, కోట్ని బాలాజీ, కర్రి దివాకర్, మళ్ల రాజా, విల్లూరి రాము, మళ్ల గణేష్, బోడి వెంకటరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, సిలపరశెట్టి బాబీ, మళ్ల శ్రీనివాసరావు, మళ్ల పద్మావతి, గంగులకుర్తి భాగ్యలక్ష్మి, పూడి త్రినాధ్, బొడ్డేడ మురళి, బుద్ద భువనేశ్వరరావు, కోటిపల్లి జేజిబాబు, ఆళ్ల ప్రవీణ్ కుమార్, కుప్పిలి జగన్మోహన్, కడిమిశెట్టి నర్సింగ రావు, ఇంటి త్రినాధ్, దూలం ప్రసాద్, మొల్లి రమణ బాబు, గాజుల రాంబాబు, కటారి దేముడు, వేగి కృష్ణ, మారిశెట్టి శంకరరావు, వానపల్లి కోటేశ్వరరావు, మళ్ల సూరి బాబు, ఎండకుర్తి అప్పలరాజు, పెంటకోట వరప్రసాద్, బత్తుల శ్రీనివాస రావు, వియ్యపు సింహాచలం యాదవ్, పలకా కాసులు, రేబాక ఇంద్రకుమార్, దొడ్డి సూరిబాబు, రాపేటి రాము, వేగి దొరబాబు, పొలిమేర మణి, పెంటకోట త్రినాధ్, దాడి కోటి, కాంద్రేగుల రవి, కొయిలాడ గణేష్, సూరే సతీష్, విల్లూరి రమణ బాబు, వియ్యపు శ్రీనివాసయాదవ్, ఆళ్ల చంటి, యల్లపు శ్రీను, ఇబ్రహీం, కోటిపల్లి శ్రీను, యండపల్లి మోహనబ్రహ్మాజీ, అందె రమణ, యల్లంకి సత్తిబాబు, బుద్ద ఈశ్వరరావు, పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 28వ వర్ధంతిసందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన కోరాడ రాజబాబు




**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని పురస్కరించుకొని భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్ వారి ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ సౌలభ్యంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే ఎన్టీఆర్ నినాదాన్ని పాటిస్తూ సమాజ సేవ లో భాగంగా ఎంతో మంది ప్రాణాలను కాపాడటానికి మూలాధారమైన రక్తాన్ని ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ప్రజలకు అందించే ముఖ్య ఉద్దేశంతో మొదటిగా నియోజకవర్గ ఇన్చార్జ్ కోరాడ రాజబాబు రక్తదానం చేసి కార్యకర్తల నుండి కూడా రక్తదానం చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు భీమిలి రూరల్ పార్టీ అధ్యక్షులు డి ఎ ఎన్ రాజు , సరగడ అప్పారావు ,విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మీసాల సత్యనారాయణ ,సెక్రెటరీ సోడిపిల్లి నారాయణరావు ,ఎక్స్ ఉడా డైరెక్టర్ గన్రెడ్డి స్వామి నాయుడు (సోంబాబు) , రాష్ట్ర మత్స్యకార సాధికార కమిటీ సభ్యురాలు వాసుపల్లి పోలమ్మ, నాలుగో వార్డు పార్టీ ప్రెసిడెంట్ పాసి నరిసింగరావు , ఆనందపురం మండల పార్టీ అధ్యక్షులు బోద్దాపు శ్రీనివాస్ ,నియోజకవర్గ వాణిద్య విభాగ అధ్యక్షులు తాట్రాజ్ అప్పారావు, ఎంపీటీసీ పడాల అప్పలనాయుడు, కనకల సూరిబాబు, కారి అప్పారావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు షినగం రామకృష్ణ మోటూరి కనకరత్నం, చురకల రవణ ,చెన్న రాజు కోక్కిరి అప్పన్న ,ఎర్ర బంగార నాయుడు (బన్నీ) ,చెందక ఎక్స్ సర్పంచ్ అప్పలరాజు ,అమ్మోరు మరుపల్లి రాజేంద్రప్రసాద్ చీపుల శ్రీను దేవగుప్త రమేష్ జగన్నాథం గణేష్ రెడ్డి పిట్ట వెంకట్రావు తదితర నియోజకవర్గ ముఖ్య నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## 22 నుంచి పోలీస్ కమాండో చాంపియన్ షిప్ పోటీలు - 30 న ముగింపు ఉత్సవం




**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** అఖిల భారత పోలీస్ కమాండో చాంపియన్ షిప్ కాంపిటేషన్స్ - 2024 ఈ నెల 22 నుంచి 30 వరకు జరుగుతాయి అని గ్రేహౌండ్స్ అదనపు డిజిపి (ఆపరేషన్స్) రాజీవ్ కుమార్ మీనా వెల్లడించారు. దేశంలో 2008 నుంచి ఆల్ ఇండియా పోలీస్ కమాండో కాంపిటేషన్స్ జరుపబడుతున్నాయి అని గుర్తు చేశారు. ప్రస్తుతం నిర్వహించబడుతున్న ఏఐపిసిసి-2024 కు ఏపీ పోలీస్ తరపున గ్రేహౌండ్స్ అతిధ్యం ఇస్తోంది.

విశాఖ కాపులుప్పడ గ్రేహౌండ్స్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఈ పోటీలలో మొత్తం 23 జట్లు తలపడనున్నాయి. ఈ పోటీలలో 16 రాష్ట్ర పోలీస్, 7 కేంద్ర పోలీస్ సంస్థల జట్లు వున్నాయి.

మొత్తం ఐదు దశల్లో పోటీల నిర్వహణ ఉంటుంది అన్నారు. సామర్థ్యం,నైపుణ్యం,ఓర్పు ప్రదర్శించి అత్యున్నత స్థాయి కోసం జట్లు తలపడతాయి అని పేర్కొన్నారు.

ఈ పోటీలకు ప్రారంభోత్సవంలో ముఖ్య అతిధి గా రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత పాల్గొంటారు అన్నారు. ఈ నెల 30న ముగింపు వేడుకల్లో ఏపీ డీజిపి కె. రాజేంద్రనాథ్ రెడ్డి పాల్గొంటారు అని తెలిపారు. ఈ పోటీలలో దాదాపుగా 800 మంది పోలీసు ఉద్యోగులు పాల్గొంటారు అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ ఏడాది ఈ పోటీలకు ఆంధ్ర ప్రదేశ్ అతిథ్యం ఇస్తుంది అని తెలిపారు. మీడియా సమావేశంలో గ్రే హౌండ్స్ అధికారులు కోయ ప్రవీణ్, విద్యాసాగర్ నాయుడు, కే.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 13,994 మంది లబ్ధిదారులకు రూ.1.34కోట్ల వడ్డీ రాయితీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో 13 వేల 994 మంది గృహ లబ్ధిదారులకు రూ.1.34 కోట్ల వడ్డీ రాయితీ ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మహిళలకు చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవారి సొంతింటి కల సాకారమయ్యేందుకు ప్రభుత్వం జిల్లాలోని 1394 మంది స్వయం సహాయక సంఘాల మహిళలు ఇంటి నిర్మాణం కోసం తీసుకున్న అదనపు రుణం పై మొదటి విడత వడ్డీ రాయితీగా ఇవ్వడం జరిగిందన్నారు.

గురువారం ఉదయం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి వర్చువల్ ద్వారా పేద అక్కచెల్లెమ్మలకు అండగా నిలుస్తూ వారి స్వంత ఇంటి కలను నిజం చేస్తూ "నవరత్నాలు పేదలందరికి ఇళ్లు" లబ్దిదారులకు వడ్డీ రాయతీ జమ చేసిన కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందరూ చూశారు. జిల్లా వ్యాప్తంగా 43,904 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.35 వేలు చొప్పున రూ.154.67 కోట్ల మేర అదనపు రుణ సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ఆ రుణాలు తీసుకున్న లబ్దిదారులు తదుపరి దశకు చెందిన ఇళ్ళ నిర్మాణ పురోగతి సాధించిన వారిలో ఇప్పటి వరకూ 13 994 మందికి రూ. 1,33,67,055 లు మేర తొలి విడత వడ్డీ రాయతీ సొమ్ము ఆయా లబ్దిదారుల ఖాతాకు జమ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్క లబ్దిదారులు సొంత ఇంటి నిర్మాణం చేపట్టడం ద్వారా ప్రభుత్వం అందచేస్తున్న ప్రోత్సాహం ద్వారా ప్రయోజనం పొందచ్చన్నారు. ఈ సమావేశంలో ఎస్ డి సి, గృహ నిర్మాణ శాఖ పిడి కే. రమామణి, డిఆర్ డిఎ పి.డి. శచీదేవి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 28వ జయంతి పురస్కరించుకొని అనకాపల్లి పట్టణంలో వివిధ వార్డుల్లో ఎన్టీ రామారావు కి ఘనమైన నివాళులు అర్పించారు. 81వ వార్డులో బాలకృష్ణ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో గౌరవాధ్యక్షులు పాలిమేర నాయుడు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కొణతాల బాబురావు కోరుకొండ అప్పారావు కొణతాల త్రినాధ తదితరులు, శ్రీశ్రీశ్రీ సంతోషిమాత కోవెల వద్ద పార్లమెంటు కార్యదర్శి మల్ల గణేష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. 80 వార్డులో చిన్న రామస్వామి కోవెల వద్ద తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి సీనియర్ ఎన్టీఆర్ అభిమాని పి.ఎస్ అప్పారావు పూలమాలవేసి నివాళులర్పించిన వారిలో విల్లూరి రమణబాబు బుద్ధ ఈశ్వరరావు పెంటకోట చంద్రావు విల్లూరి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. రింగ్ రోడ్ జంక్షన్ లో ఎన్టీఆర్ వాకర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు కాంద్రేగుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వారు మహదాసు వెంకట లోవరాజు కాంద్రేగుల సూర్య సత్యనారాయణ కొణతాల ఆది నాగేశ్వరరావు కాంద్రేగుల గంగరాజు తదితరులు పాల్గొన్నారు. 80 వార్డు బాబాసాహెబ్ అంబేద్కర్ కళ్యాణ మండపం వద్ద కర్రి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి ఘనంగా అర్పించారని, ఈ కార్యక్రమంలో దూలం ప్రసాద్ బుద్ధ మహాలక్ష్మి నాయుడుపాల్గొన్నారు. వేగి వీధిలో వేగి కృష్ణ ఆధ్వర్యంలో మల్ల సురేంద్ర బొలిశెట్టి శ్రీనివాసరావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించినవారు మారిశెట్టి శంకర్రావు కర్రీ నాయుడు యల్లపు శ్రీను మల్ల సూరిబాబు వానపల్లి కోటేశ్వరరావు పీలా రమణారావు తదితరులు పాల్గొన్నారు. లక్ష్మీదేవి పేటలో కర్రి గోపి కాంద్రేగుల ముఖం ఆధ్వర్యంలో రామాలయం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## టీ నగరపాలెం గ్రామపంచాయతీలో ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** టీ. నగరపాలెం గ్రామపంచాయతీలో ఉన్న స్వర్గీయ నందమూరి ఎన్టీ రామారావు విగ్రహానికి ఆయన వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ గ్రామపంచాయతీ కమిటీ ఆధ్వర్యంలో భీమిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డి ఏ న రాజు తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ ఎన్టీఆర్ తెలుగుదేశం జనసేన పార్టీ మైత్రి వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దలు మాట్లాడుతూ 2024 ఎలక్షన్లో కార్యకర్తలు అందరూ కలిసి జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీని ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవాలని కోరారు.

## తెలుగువారి గుండె చప్పుడు ఎన్టీఆర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ అని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, జనసేన పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పరుచూరి భాస్కరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ సినీ వినీలాకాశంలో రాజకీయ రంగంలో రారాజు ఎన్టీఆర్ మాత్రమే అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఎన్టీఆర్కు మాత్రమే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మల్ల సురేంద్ర, పోలవరపు త్రినాధ, కర్రీ బాబి, మాదంశెట్టి, ఆకుల నానాజీ, బొద్దపు ప్రసాద్, సింహాచలం, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పూడిమడక రోడ్డు నుండి నెహ్రూ చౌక్ వరకు మారథాన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సామాజిక సమతా సంకల్ప మహోత్సవాలలో భాగంగా గురువారం అనకాపల్లిలో జాతీయ రహదారిలోని పూడిమడక రోడ్డు జంక్షన్ నుండి నాలుగు రోడ్ల జంక్షన్ నెహ్రూచౌక్ వరకు మారథాన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నెహ్రూ చౌక్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి సామాజిక సమతా సంకల్ప మహోత్సవాలను గూర్చి, బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ గొప్పతనం గురించి వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి మంజుల వాణి, డి ఆర్ డి ఎ పి.డి. శచీదేవి, జీవీఎంసీ జోనల్ కమిషనర్ వెంకటరమణ సాంఘిక సంక్షేమ శాఖ ఏడి అజయ్ బాబు డిఎస్ డి ఓ ఎల్వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## శోభాయ మానంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గురువారం ఆలయ ప్రధాన అర్చకులు ఆచార్యులు రమణ మూర్తి ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగలతో శోభాయ మానంగా స్వర్ణపుష్పార్చన, జరిపించినట్లు ఈవో శ్రీనివాసమూర్తి తెలియజేశారు

గురువారం, ఉదయం స్వామివారికి స్వర్ణపుష్పార్చనలో ఆలయ ఎఇఓ భ్రమరాంబ పర్యవేక్షకులు కనకరాజు సమక్షంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధిష్ఠింప జేసి వేద మంత్రాలు నాద స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

## రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** 68వ సచివాలయం, స్వతంత్ర నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు గౌరవ. శ్రీ అవంతి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ' జగనన్న ఆరోగ్య సురక్ష " కార్యక్రమంలో 5వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జీవీఎంసీ మాజీ కార్పొరేటర్ శ్రీ పోతిన హనుమంతరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్పెషలిస్ట్ డాక్టర్లచే వైద్య పరీక్షలు, వైద్య సేవలు పొందిన 250 మంది పేద ప్రజలకు ఉచిత మందులు.వార్డు అధ్యక్షులు పోతిన హనుమంతరావు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. మానస చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో వివిధ స్పెషలిస్ట్ డాక్టర్స్, జేసిఎస్ మండల కన్వీనర్ శ్రీ. పోతిన సురేష్ కుమార్ , సచివాలయం కన్వీనర్లు: పి చంద్రశేఖర్, జయ, కాశ్మీర్ అప్పారావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జె ఎస్ రెడ్డి, వంకర అప్పారావు, బాబ్జి, ముగడ రమణ, శివలక్ష్మి, కొండమ్మ, రాధ, చందు, జ్యోతిష్, గణేష్, నిర్మల్, కల్లేపల్లి శంకర్రావు, హేమంత్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు 300 చీరలు, దుప్పట్లు పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెం లో ప్రసిద్ధి చెందిన శ్రీ వినాయక గౌరీ సేవా సమితి శ్రీ పీలా వారి గౌరి పరమేశ్వరుల సంక్రాంతి వారోత్సవాలు భాగంగా గురువారం ఆలయం వద్ద 300 మంది పేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆలయ .ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు కొణతాల రఘునాథ్, శాశ్వత చైర్మన్ భీమరశెట్టివరాహ నూకరాజు, అధ్యక్షులు బీమరశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి బుద్ధ బల్లమ్మ నాయుడు, జాయింట్ సెక్రెటరీ దాడి రామకృష్ణ, బుద్ధ శ్రీనివాసరావు,బీమరశెట్టి మహాలక్ష్మి నాయుడు కొణతాల కృష్ణ, బుద్ధ శివ,ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 22వ తేదీన ఓటర్ల తుది జాబితా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల 22వ తేదీన జిల్లా ఓటర్ల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ కేంద్రాల లో మౌలిక వసతులను పరిశీలించడం జరిగిందని, 26 కేంద్రాలలో వికలాంగులకు సంబంధించి ర్యాంపులను నిర్మించవలసి ఉన్నదని చెప్పారు. త్వరలోనే వాటిని పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో ఓటర్ల అవగాహన సదస్సులు 914 ప్రదేశాలలో నిర్వహించాల్సి ఉండగా ఇప్పటివరకు 459 ప్రాంతాలలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్నా రాజకీయ పార్టీల ప్రతినిధులు వెంటనే తమకు తెలియజేయాలన్నారు. వాటిని గూర్చి వివరించి, అవసరమైతే తగిన విధంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈనెల 25వ తేదీన నిర్వహించే జాతీయ ఓటర్ల దినోత్సవం లో అన్ని రాజకీయ పార్టీల వారు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి, రాజకీయ పార్టీల ప్రతినిధులు బి. శ్రీనివాసరావు (టిడిపి), ఐ ఆర్ గంగాధర్ రావు (వైసిపి), కె.హరినాథ్ బాబు (ఆప్ ఆద్మీ), ఎస్.వి.వి. రామచంద్రరావు (బీఎస్పీ) పి నాగేశ్వరరావు (బిజెపి) ఎన్నికల విభాగం వపర్యవేక్షకులు లక్ష్మీదేవి, డిటి రవికుమార్, ఎస్.ఎ.తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్క చెల్లెమ్మల సొంతింటి కలే జగనన్న సంకల్పం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతి పేద అక్క చెల్లెమ్మలకు సొంతింటి కల నెరవేర్చడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలలో భాగంగా అర్హత గల పేద ప్రజలందరికీ ఇండ్లకు వడ్డీ రాయితీ కార్యక్రమం గురువారం ఉదయం 10 గంటలకు ఆయన క్యాంపు కార్యాలయం నుండి విశాఖపట్నం కలెక్టర్ ఆఫీస్ మీటింగ్ హాల్లో నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున ఎమ్మెల్సీ వరద కళ్యాణి ఇతర జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఆనాటి పాదయాత్రలో జగనన్న ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాలలో భాగంగా ప్రతి పేద అక్క చెల్లెమ్మలకు రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల ఇళ్ళ పట్టాలను ఇవ్వడమే కాకుండా వారికి ఇంటి నిర్మాణానికి ఒక్కొక్క ఇంటికి రెండు లక్షల 70 వేల రూపాయలు చేకూర్చడమే కాకుండా ఉచిత ఇసుక సిమెంట్ స్టీలు ఇతర మౌలిక వసతులు అందించారని, అలాగే లబ్ధిదారుని వాటా కింద 35వేల రూపాయలు పావలా వడ్డీకే బ్యాంకు రుణం ఇప్పించాలని ఆ వడ్డీ భారాన్ని జగనన్న ప్రభుత్వం నేడు చెల్లిస్తుందని తెలిపారు. మన విశాఖ నగరంలో 61,744 లబ్ధిదారులకు 217.52 కోట్ల రూపాయలకుగాను బ్యాంకు రుణం లబ్ధిదారులు 14872 మందికి రూ.90.19 లక్షల వడ్డీని మాఫీ చేశారని తెలిపారు.

**ఆలయాలను శుభ్రపరుస్తున్న బీజేపీ శ్రేణులు**



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజ్ఞప్తితో తన వార్డులోని శ్రీ అభయ అంజనేయ స్వామి ఆలయాన్ని వార్డు నాయకులతో, కార్యకర్తలతో కలిసి శుభ్రం చేశారు సుహాసినీ ఆనంద్. "మన ఆలయాల పవిత్రతను నిలబెట్టడానికి మోదీ పిలుపు మేరకు మనమంతా ఈ ఉద్యమంలో పాల్గొందాం. అయోధ్య రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ట కోసం దేశం సన్నద్ధమౌతున్న వేళ మనందరం కలిసికట్టుగా మన పవిత్ర స్థలాల్లో శుభ్రత, స్వచ్ఛతను పాటిద్దాం" అని ఈ సందర్భంగా సుహాసినీ ఆనంద్ పిలుపునిచ్చారు.

## ఉత్తరాంధ్ర నుంచే వైసిపి ఎన్నికల శంఖారావం

### 25న భీమిలి నియోజకవర్గంలో సీఎం జగన్ భారీ సభ



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** వైసిపి తన ఎన్నికల ప్రచారాన్ని ఉత్తరాంధ్ర నుంచే శంఖారావం పూరించనుంది. వైసిపి అధినేత సీఎం జగన్ ఈనెల 25న భీమిలి నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ నిర్వహించి క్యాడర్‌ను ఉత్తేజ పర్చనున్నారు. ఇదే విషయాన్ని ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి గురువారం విలేకరులతో స్పష్టం చేశారు. ఆ రోజు ఒక్కొక్క నియోజకవర్గంలో నుంచి కనీసం ఐదు నుంచి 6000 మందిని తీసుకుని వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ క్రియాశీల కార్యకర్తలతో కూడా సీఎం జగన్ సమావేశమవుతారని భీమిలిలో జరిగే బహిరంగ సభ ద్వారా కేడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారని వైవి సుబ్బారెడ్డి తెలిపారు. వైసీపీలో అసంతృప్తులు తొలగించడం, ఎమ్మెల్యే అభ్యర్థుల మార్పులకు గల కారణాలు నేరుగా ఆయనే వివరిస్తానని వైవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ విధంగా ఏపీ వ్యాప్తంగా ఐదు ప్రాంతీయ సమావేశాలని నిర్వహించనున్నామని, వచ్చే ఎన్నికలలో తమ లక్ష్యం 175 కు 175 అని తేల్చి చెప్పారు. విశాఖలో ఈ మేరకు వైవి సుబ్బారెడ్డి గురువారం ఉత్తరాంధ్రకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కీలక సమావేశం కూడా నిర్వహించారు. సమావేశానికి మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, సీదిరి అప్పలరాజు, మాజీ మంత్రి పుష్ప శ్రీవాణి, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# వికసిత భారత్ సంకల్ప యాత్ర





**విజయవాడ, (పీఐబీ):** దేశ ప్రజల శ్రేయస్సుతోనే సుసంపన్న భారతదేశం సాధ్యమనే దూరదృష్టితో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజా శ్రేయస్సునే ధ్యేయంగా వారి అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోంది. ఈ పథకాల పరిపూర్ణ సద్వియోగం ద్వారా ప్రజాభివృద్ధితో పాటు దేశాభివృద్ధి ముడిపడి ఉందని యోచించారు. అలాగే అమలవుతున్న ప్రతిష్టాత్మక పథకాల ప్రయోజనాలు నిర్దేశిత లబ్దిదారులకు లభించినప్పుడే వాటి అమలు సంతృప్తికర స్థాయికి చేరుతాయని అందుకు ప్రజలలో ఈ పథకాలపై విస్తృత అవగాహన, అవశ్యకతను గ్రహించి ప్రధాని నరేంద్ర మోదీ జన జాతీయ దివస్-2023 నవంబర్ 15న జార్ఖండ్లోని ఖుంటి నుంచి "వికసిత భారత్ సంకల్ప యాత్ర"కు శ్రీకారం చుట్టారు.

కేంద్ర రాష్ట్రాల సమిష్టి సహకార సమన్వయంతో దేశంలోని ప్రతి ఊరు, గ్రామం, మారుమూల ప్రాంతాలకు ప్రచార రథాలను తరలిస్తూ ప్రజలందరికీ కేంద్ర ప్రాయోజిత సంక్షేమ పథకాలైన ఉజ్వల యోజనతో మహిళలకు పొగరహిత వంట గది ద్వారా ఆరోగ్యకర జీవనం, ఆయుష్మాన్ భారత్ ద్వారా లబ్దిదారులకు దేశంలో ఎక్కడైన ఐదు లక్షల రూపాయలు వరకు ఉచిత వైద్య సదుపాయం, ఇంటి వద్దకే కుళాయిల ద్వారా రక్షిత త్రాగునీటిని అందిస్తున్న జల్ జీవన్ మిషన్, రైతులకు వ్యవసాయ పెట్టుబడి సాయం అందిస్తున్న పిఎం కిసాన్, వీధి వ్యాపారులకు ఆర్థిక సహాయం చేస్తున్న పిఎం స్వానిధి, ఇళ్లు లేని వారికి సొంత ఇంటి కలను నెరవేరుస్తున్న పిఎం ఆవాస్ యోజన, పోషకాహార లోపాల నుంచి మహిళలను కాపాడుతున్న పోషన్ అభియాన్, తల్లి బిడ్డలకు సరక్షణ కల్పిస్తున్న పిఎం మాతృవందన యోజన, దేశంలోని 80 కోట్ల మంది ప్రజలకు ఆహార భద్రత భరోసానిస్తున్న ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన వంటి పథకాల పై ప్రజలకు విస్తృత అవగాహనను కల్పిస్తూ వాటిని సద్వియోగం చేసుకుని ప్రజలు సాధించిన పురోగతిని లఘుచిత్రాలతో ప్రదర్శనలను నిర్వహిస్తున్నారు.

ఈ వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో సంక్షేమ పథకాల శిబిరాలను ఏర్పాటు చేసి ఇప్పటివరకు ఎటువంటి పథకాలలో చేరని అర్హులు నమోదు చేసుకునే సౌకర్యలను కల్పించి వారికి తక్షణమే ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు.

దీంతో పాటుగా నేటి ఆధునిక సాంకేతిక ప్రపంచంలో డ్రోన్లు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అటువంటి డ్రోన్లను వ్యవసాయంలో ఏలా ఉపమోగించుకోవాలి అనే అంశాలను కేంద్ర పౌర, విమానయాన మంత్రిత్వ శాఖ ద్వారా గుర్తింపు పొందిన సంస్థల ప్రతినిధులచే పంటలకు ఎరువులు వేయడం, పోషకాలను జల్లడం, క్రిమి సంహారకాలను పిచికారి చేయడం వంటి విధానాలను ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా రైతులకు తెలియజేస్తున్నారు.

ఈ సంకల్ప యాత్ర కార్యక్రమాల్లో ప్రధానమంత్రి పలుమార్లు లబ్దిదారులతో సంభాషిస్తూ వారి జీవితాలలో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన మార్పులను వారి మాటల్లోనే ప్రజలకు తెలియపరుస్తున్నారు. లబ్దిదారులు వివరించే విషయాలు 2047 నాటికి శతాబ్ది స్వాతంత్ర్య ఉత్సవాలకు సిద్ధమవుతున్న మనకు వికసిత భారత్ సాక్షాత్కార పరిగణించవచ్చు. సంకేతాలుగా

రెండు నెలలుగా దేశ వ్యాప్తంగా వియజ పథంలో నడుస్తున్న వికసిత భారత్ సంకల్ప యాత్ర ఇప్పటికి 15 కోట్ల మంది ప్రజలకు చేరువైంది. లక్ష గ్రామ పంచాయితీలు ఆయుష్మమన్ భారత్ పథకాన్ని నూరు శాతం పొందాయి. నాలుగు కోట్లకు పైగా ప్రజలు ప్రాథమిక వైద్య సేవలను ఉపయోగించుకున్నారు. 11 కోట్ల మంది ప్రజలు 2047 నాటికి భారత్ అభివృద్ధి సాధనకు వారి భాగస్వామ్యన్ని అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. మై భారత్ యాప్ లో 38 లక్షల మంది వారి పేర్లను నమోదు చేసుకున్నారు. 17 వేల గ్రామాలకు బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా గుర్తింపు నొందాయి. హర్ ఘర్ జల్ పథకం 79 వేల గ్రామాలకు చేరింది. అలాగే 25 కోట్లమంది ప్రజలు పేదరికం నుంచి విముక్తి పొందారన్న నివేదికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు యావత్తు దేశం కాంక్షిస్తున్న 2047 "హమారి సంకల్ప్ వికసిత భారత్" దిశగా కొనసాగుతుంది.



చంద్ర రాజు కూనపరెడ్డి







VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676